


# అర్హులైన పేదలందరికీ రేషన్, హెల్త్ కార్డులు ఇస్తాం

- ❑ త్వరతగతిన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు ఎంపిక
- ❑ ఇల్లెందులో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

**ఇల్లెందు టౌన్ సెప్టెంబర్ 23 (పసుమర్తి లక్ష్మణరావు/ నవభూమి ప్రతినిధి):** రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు నియోజవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. ఇల్లెందు మండలంలోని ముకుందాపురం నుంచి వయా కట్టుగూడెం మీదుగా చెన్నంగలగడ్డ వరకు రూ.5 కోట్ల వ్యయంతో నిర్మాణం చేయబోతున్న బీటీ రోడ్డు, మేడికుంట నుంచి రామచంద్రాపురం వరకు రూ.50 లక్షలతో నిర్మాణం చేయబోతున్న బిటి రోడ్డుకు, ఇల్లందు పట్టణంలో రూ.1 కోటితో నిర్మాణం చేయబోతున్న స్విమ్మింగ్ పూల్‌కు, బుగ్గ వాబు రిటైనింగ్ వాల్ నిర్మాణం, ఆడిటోరియం నిర్మాణం,




ఫౌంటెన్ల నిర్మాణం, మోడల్ మార్కెట్ ప్రహరీ గోడ నిర్మాణం, ఆర్ అండ్ ఆర్ కాలనీలో రూ.1.30 కోట్ల వ్యయంతో పార్కుకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం బొజ్జాయిగూడెంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జిల్లాలోని వివిధ శాఖలలో సాంక్షన్ అయి వివిధ దశలలో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ మధ్య కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, సిసి రోడ్లు మరమ్మతులు పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు సాంక్షన్ అయి ఉంటే త్వరగా పూర్తి చేయాలని, ఏమైనా సాంక్షన్ కాని పనుల కోసం వెంటనే ప్రతిపాదనలు పంపించి త్వరతగతిన పనులు చేపట్టాలన్నారు. పట్టణాల్లో గ్రామాలలో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగకుండా సరఫరా చేయాలని, గ్రామాలలో వదులుగా ఉన్న కరెంటు తీగలను సరిచేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలని, ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ మంచి నీరు అందజేయాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయింపుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య, విద్యా వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించిందని, అందుకనుగుణంగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా పనిచేయాలన్నారు. జిల్లాలో ఆక్రమణకు గురి అయిన



ప్రభుత్వ స్థలాల విషయంలో ఎంత పెద్ద వారివైనా ఉపేక్షించకుండా పోలీసు వారి సహకారంతో ఒక్క గజం కూడా వదలకుండా రాబట్టేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళల ఆర్థిక చేయూతకు మహిళాశక్తి ద్వారా యూనిట్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు నందించాలని సూచించారు. సీఎం రేవంత రెడ్డి న్యాయకత్వంలోని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పేద ప్రజలకు అండగా ఉండడంతో పాటు బడుగు బలహీన దళిత, గిరిజన, మైనారిటీలతో పాటు, ప్రత్యేకించి ఇది గిరిజన ప్రాంతం గిరిజనులకు పూర్తిగా అండగా ఆలోచనలకు తగినట్లుగా అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. అక్టోబర్ 2 నుండి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, హెల్త్ కార్డులు ప్రభుత్వం జారీ చేయనుందని, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారులను ఫైనల్ చేయబోతుందని చెప్పారు. ప్రభుత్వ



ఆలోచనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఈ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి.పాటిల్, భద్రాచలం ఇటీడీఏ పిఓ బి.రాహుల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ లు తుళ్ళూరి బ్రహ్మయ్య, జనగం కోటేశ్వరరావు, మేకల మల్లిబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
జిల్లా అనుబంధం
24 సెప్టెంబర్,2024 మంగళవారం పేజీలు:13
www.epaper.navabhoomi.in

# విలీన గ్రామాల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు

- ❑ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ❑ 15వ డివిజన్ అభివృద్ధికి కోటి 35 లక్షల రూపాయల మంజూరు
- ❑ రూ.35 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన
- ❑ జాతీయ రహదార్ల ద్వారా ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటు
- ❑ సర్వీస్ రోడ్ల ద్వారా ఖమ్మం పట్టణానికి మరింత వెసులుబాటు
- ❑ ఖమ్మం నగరంలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల







**ఖమ్మం, నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 23:** ఖమ్మం నగరంలోని విలీన గ్రామాల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ అల్లీపురంలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులు రూ. 35 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నగరంలో ఉంటే అభివృద్ధికి అధిక నిధులు వస్తాయని గతంలో ప్రభుత్వాలను ఒప్పించి విలీనం చేసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, పట్టణంలో ఉన్న సౌకర్యాలు ప్రజలకు అందాలని, అన్ని కాలనీలలో కూడా సీసీ రోడ్లు, డ్రైయిన్లు ఉండాలని అన్నారు. మంచినీటి సరఫరా, విద్య, వైద్య సౌకర్యాలు అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో పని చేశామని అన్నారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా రోడ్లను డబుల్, ఫోర్ లైన్ రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నామని, జాతీయ రహదారులు ఖమ్మం పట్టణానికి రాకుండా, నేరుగా ఇతర జిల్లాలకు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దేవరపల్లి, రాజమండ్రి, అమరావతి, విజయవాడ జాతీయ రోడ్లు త్వరలో వస్తాయని, వీటి ద్వారా ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు వచ్చే అవకాశం ఉందని అన్నారు. జాతీయ రోడ్లకు సర్వీస్ రోడ్లు వేసి ఖమ్మం పట్టణానికి మరింత వెసలుబాటు తీసుకొని వస్తామని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించు కుంటూ విలీన గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని మంత్రి తెలిపారు. తెల్ల రేషన్ కార్డు లేని రైతులను కుటుంబ సర్వే ద్వారా నిర్ధారణ చేసి, రుణమాఫీ పథకం వర్తింప చేస్తామని అన్నారు. 2 లక్షల పైన ఉన్న రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రెండు లక్షలు పైన ఉన్న మొత్తం కట్టిన వారికి రెండు లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేస్తామని అన్నారు. రుణమాఫీ పూర్తయిన రైతులకు కొత్త అప్పులు వస్తాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరంలోనే 31 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ మాత్రమే నని అన్నారు. రుణమాఫీ పథకం తర్వాత రైతు భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు. రైతుల పంటలకు కూడా పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. రోజుకు 50 కోట్లు ఖర్చు చేసి రైతులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తున్నామని మంత్రి తెలిపారు. సన్నాలు పండించే రైతులకు 500 రూపాయల బోనస్ ప్రకటించామని అన్నారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రజావాణిలో భాగంగా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్









**ఖమ్మం,నవభూమి బ్యూరో, సెప్టెంబరు23:** ప్రజా సమస్యలను పెండింగ్ లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి లు కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా మత్సకారుల సహకార సంఘం సభ్యులు, జిల్లా కలెక్టర్ ను కలిసి ఇటీవల వచ్చిన భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా మత్స్యకారులు అన్ని సంఘాల పరిధిలోని జల వనరులలో లక్షలాది రూపాయల విలువైన చేప పిల్లలను వదలగా, అంతా కొట్టుకుపోవడం వల్ల కోట్లాది రూపాయల విలువైన సంపదను కోల్పోయామని, ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తూ దరఖాస్తు అందజేయగా, జరిగిన నష్ట వివరాలను ప్రభుత్వానికి పంపి నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు ఎస్సీ కాలనీకి చెందిన తూడెం మరియమ్మ అనే రైతు తమ కుటుంబానికి ఉన్న 1,42,669 రూపాయల పంట రుణాలను రుణమాఫీ పథకం క్రింద మాఫీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైరా మండల కేంద్రానికి చెందిన వి. డేవిడ్ బీసీ సంక్షేమ గురుకులంలో 5వ తరగతి ప్రవేశం కొరకు పరీక్ష రాయగా అశ్వరావుపేట లో సీటు వచ్చిందని, అమ్మా, నాన్న ఆరోగ్యం బాగా లేనందున అంత దూరం వెళ్ళలేక పోతున్నానని, దగ్గర్లోని బీసీ సంక్షేమ గురుకులాల్లో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేయగా, జిల్లా బీసీ అభివృద్ధి అధికారికి రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో ఓల్డ్ ఎన్టీఆర్ కెనాల్ కొరకు సేకరించిన 34.5 కుంటల భూమిని జేవిఆర్ ఓసి ప్రాజెక్టు 2 వారు తీసుకున్నందున భూమికి జారీ చేసిన అవార్డు ప్రకారం నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ నిర్వాసితులు దరఖాస్తు చేసుకోగా, భూ సేకరణ అధికారికి రాస్తూ తనిఖీ చేసి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. పెద్దగోపతి గ్రామానికి చెందిన జి. కుమారి తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం అజెండాగా ప్రజా ప్రభుత్వం కృషి

- రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- రైతుల పూర్తి ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి పంటల బీమా పథకం అమలు
- మద్దులపల్లి మార్కెట్ పూర్తి చేసేందుకు 20 కోట్లు మంజూరు
- రైతుల సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ కమిటీ పని చేయాలి
- వరద బాధితులకు సంపూర్ణ సహాయం అందించే దిశగా చర్యలు
- అక్టోబర్ నెలలో రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం
- నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు









**(తాతా శ్రీనివాసరావు, నవభూమి బ్యూరో, ఖమ్మం)** రైతుల సంక్షేమం అజెండాగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అన్నారు. సోమవారం మంత్రులు నేలకొండపల్లి లో నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రుల సమక్షంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడుగా నియమించబడిన సీతారాములు, ఉపాధ్యక్షులుగా నియమితులైన సురేష్, ఇతర పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, గతం కంటే మెరుగ్గా రైతులు, పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వంలో పాటు పడతామని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరంలోనే 31 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ మాత్రమే నని అన్నారు. మన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ క్రింద 18 వేల కోట్లను మాఫీ చేశామని మంత్రి తెలిపారు. 2 లక్షల పైన ఉన్న రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామని అన్నారు. రుణమాఫీ పూర్తయిన రైతులకు కొత్త అప్పులు వస్తాయని అన్నారు. తెల్ల రేషన్ కార్డు లేని రైతు లను కుటుంబ సర్వే ద్వారా నిర్ధారణ చేసి రుణమాఫీ పథకం వర్తింప చేస్తామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, సన్నాలు పండించే రైతులకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ ప్రకటించామని అన్నారు. రైతుల పంటలకు కూడా పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. రుణమాఫీ పథకం తర్వాత రైతు భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు. క్వింటాల్ కు వేయ్యి రూపాయలు నష్టం వచ్చినప్పటికీ తడిచిన పెసర్లను మద్దతు ధర పై కొనుగోలు చేశామని తెలిపారు. మొక్కజొన్నలు, సోయా, పొద్దు తిరుగుడు, కందులు, ఎర్ర జొన్నలు మొదలగు పంటలకు మార్కెట్ లో ధర లేని సమయంలో వేల కోట్ల నష్టం వచ్చినప్పటికీ రైతులను నిలబెట్టాలని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. నేలకొండపల్లి మార్కెట్ మంచి పనితీరు కనబరుస్తుందని, దీని అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో మంజూరు చేసిన మద్దులపల్లి మార్కెట్ పూర్తి చేసేందుకు 20 కోట్ల మంజూరు చేశామని మంత్రి తెలిపారు. అమెరికా రోడ్ల మాదిరిగా ఖమ్మం రోడ్లను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు వస్తుందని అన్నారు. ప్రతి నెల 400 కోట్లు ఖర్చు చేసి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. భక్త రామదాసు ఎత్తిపోతల పథకం పూర్తి చేసి 70 వేల ఎకరాల సాగునీరు అందించామని అన్నారు. కరువు ప్రాంతంగా ఉన్న పాలేరు నియోజకవర్గాన్ని అత్యంత సాగునీరు వసతి కలిగిన ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఉన్న నదుల మీద చెక్ డ్యాంలు, బ్రిడ్జి లు కట్టామని అన్నారు. ఇంటింటికి నల్లా పెట్టి త్రాగునీరు అందించామని అన్నారు. పామాయిల్ సాగు చేసి మరింత లాభం పొందాలని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంగా ప్రమాణం చేసిన నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ, రైతులకు ఏ కష్టం వచ్చినా పార్టీలకతీతంగా అక్కున చేర్చుకొని పనిచేయాలని, వచ్చిన పదవికి మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి సూచించారు. సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా, వరంగల్ జిల్లా, సూర్యాపేట, నల్గొండ జిల్లాలు నష్టపోయాయని అన్నారు. సీఎం వరద ప్రాంతాలలో పర్యటించి పునరావాస చర్యలు, వరద సహాయక చర్యలు పర్య వేక్షించారని, కేంద్ర ప్రభుత్వం నుంచి రూపాయి సహాయం రాకపోయినా, నష్టపోయిన ప్రతి ఇంటికి 16,500 రూపాయల ఆర్థిక సహాయం పంపిణీ చేశామని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఎకరానికి 10 వేల పరిహారం అందజేస్తామని అన్నారు. వరదల వల్ల నీటిపారుదల రంగంలో అనేక చెరువులు, సాగర్ కాలువ 4 చోట్ల దెబ్బ తిన్నప్పటికీ యుద్ధ ప్రాతి పదికన పునరుద్ధరణ పనులు పూర్తి చేశామని అన్నారు. పాలేరు దిగువన ఉన్న రైతాంగానికి కూడా సాగు నీరు అందిస్తామని అన్నారు. చెరువుల ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లలో పెద్ద పెద్ద బంగ్లాలు కట్టుకున్న బడా బాబుల నిర్మాణాలపై హైకోర్టు అనేకసార్లు అక్షింతలు వేసినప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటుందని, అక్రమ నిర్మాణాలను తొలగిస్తుందని అన్నారు. రాష్ట్రంలో చాలా కాలంగా రేషన్ కార్డుల పంపిణీ జరగలేదని, ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు అందించేందుకు అక్టోబర్ 2 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు 500 రూపాయల బోనస్ ప్రకటిస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు రాయల నాగేశ్వరరావు, మువ్వ విజయ్ బాబు, సాదు రమేష్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డు ప్రసాదం కల్తీ చేసిన దోషులను శిక్షించాలి: టీడీపీ



**జూలురుపాడు, సెప్టెంబర్ 23 ( నవభూమి )** భారత దేశంలో ఖ్యాతి గాంచిన తిరుపతి లడ్డు ప్రసాదం కల్తీ చేయటం కలియుగ దైవానికి కళంకం ఆపాదించడం మహా అపచారమని బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలని తెలుగు దేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు అరెం రామయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో గడచిన ఐదెండ్లలో దుర్మార్గపు పరిపాలన చేసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని శాఖలను భ్రష్టు పట్టించారని చివరకు పవిత్రమైన దేవాలయాలను సైతం వదిలి పెట్టకుండా అవినీతి తో కలుషితం చేశారని దానికి ప్రత్యక్ష ఉదాహరణే తిరుపతి లడ్డు ప్రసాద వ్యవహారమని దుయ్యబట్టారు. ఆ దేవ దేవుడు వేంకటేశ్వరుడు ఆశీస్సుల తోనే మరలా రాష్ట్రాన్ని కాపాడటానికి చంద్ర బాబు కు ముఖ్య మంత్రి యోగం కల్పించారని అన్నారు. ఈ సమావేశంలో తెదేపా ఏనుకూరు మండల నాయకులు తాళ్లూరి అప్పారావు, తుమ్మల పల్లి వెంకటేశ్వర్లు,వడ్డే వెంకట నారాయణ,రోకటి బాబు,పెంట్యాల వీర బాబు, రమేశ్, కౌశిక్ పాల్గొన్నారు.

# ఇంటి స్థలాన్ని ఆక్రమించి దళితుడు జయరాజు మృతికి కారుకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 23-** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం రామచంద్రాపురం గ్రామంలో ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన చింతపల్లి జయరాజు కుటుంబ సభ్యుల ఇల్లు ఇంటి స్థలాన్ని ఆక్రమణ చేస్తూ జయరాజు మరణానికి కారణమైన అడపా శంకరయ్య పై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు గౌరవ సలహాదారు లు గుంతెటి వీరభద్రం లింగాల రవికుమార్ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు మరియు నాయకులు డిమాండ్ చేశారు రామచంద్రాపురం గ్రామం వెళ్లి చింతపల్లి జయరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఇల్లు ఇంటి స్థలాన్ని పరిశీలించారు అనంతరం పోలీసు రెవెన్యూ అధికారులను కలిసి జయరాజు కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని సంఘ నేతలు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర గంగాధర్ పెరుమాళ్ళపల్లి భాస్కర్ జమ్మి వీరబాబు తదితరులు పాల్గొన్నారు





# జిల్లా పరిషత్ పాఠశాలలో క్రీడా దుస్తుల వితరణ

■ **దాత మందా రంజిత్‌ను అభినందించిన ఉపాధ్యాయులు,విద్యార్థులు**



**జూలూరుపాడు, సెప్టెంబర్ 23 (నవభూమి )** జిల్లా లోని జూలురుపాడు, చంద్రుగొండ, అన్నపురెడ్డి పల్లి మండలాల ఉన్నత పాఠశాల స్థాయి జోనల్ క్రీడా పోటీలు మంగళ వారం నుంచి ఎర్రగుంట పాఠశాలలో జరగబోతున్నాయి. దానికి గాను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పాల్గొనే క్రీడాకారుల జట్టుకు క్రీడా దుస్తులను భగత్ సింగ్ న్యూ కాలనీ కి చెందిన మంద నరసయ్య మనవడు,మంద పుల్లయ్య కుమారుడు జే ఎన్ టి యు హైదరాబాద్ లో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న మందా రంజిత్ కుమార్ అందించి సహృదయత ను చాటుకున్నారు.గతం లో క్రికెట్ క్రీడా పోటీలు సైతం నిర్వహించి క్రీడా కారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తప్పెట లక్ష్మి నర్సయ్య మాట్లాడుతూ పాఠశాల లో జరిగే ప్రతి కార్య క్రమంలో మండల ప్రముఖులు సహాయం అడిగిందే తడవుగా స్పందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యంగా క్రీడా దుస్తులు బహూకరించిన మందా రంజిత్ కుమార్ ను అభినందించారు.భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాగ స్వాములు కావాలని,జిల్లా స్థాయిలో పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు వచ్చే విధంగా జరిగే కృషి లో కలసి నడుద్దామని పిలుపు నిచ్చారు.ఈ కార్య క్రమంలో పణితి గోపాల కృష్ణ, కల్లోజి వెంకటేశ్వర్లు,శీలం బాబు,ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.

# జెమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

■ **సిపిఎం కార్యవర్గ సభ్యులు**



**చర్ల సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల%శీ% బిజెపి ప్రతిపాదిస్తున్న జెమిలి ఎన్నికలు అనే విధానం భారత దేశ ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టులాంటిదని జమిలి ఎన్నికల ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. భారత రాజ్యాంగ స్ఫూర్తికి, సమైక్య రాష్ట్రాల స్ఫూర్తికి జమిలి ఎన్నికలు పూర్తి వ్యతిరేకమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేబ్రహ్మచారి పేర్కొన్నారు. సిపిఎం గాంధీ సెంటర్ శాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు నియంతృత్వ పాలనకు బీజాలు వేయటానికి జమిలి ఎన్నికల విధానాన్ని బిజెపి తీసుకొస్తుందని సిపిఎం విమర్శించింది.రాష్ట్రాల హక్కులను కాలు రాస్తూ ప్రజాస్వామ్యకు విలువలకు తిలోదకాలు ఇచ్చేందుకు బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తుందని బ్రహ్మచారి పేర్కొన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజకీయ గుత్తాధిపత్యం కోసం ఆరాటపడుతుందని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత రాజకీయ వ్యవస్థలో నియంతృత్తో పాలన సాధ్యం కాదని ప్రజలు దీన్ని అంగీకరించరని బిజెపి గుర్తించాలన్నారు. ఎన్నికల ముందు కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి రాజ్యాంగ విరుద్ధమైనటువంటి అంశాలను తెర మీదకి తెచ్చి ప్రజా సమస్యలను పక్కకు నెట్టే ప్రయత్నం చేస్తుందని సిపిఎం పేర్కొన్నది. జెమిలి ఎన్నికల ఆలోచన విధానానికి వ్యతిరేకంగా ప్రజాస్వామిక లౌకిక శక్తులన్నీ ఐక్యంగా పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని సిపిఎం పేర్కొన్నది. చర్ల గ్రామపంచాయతీ పరిధిలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని అంతర్గత రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని సిపిఎం డిమాండ్ చేసింది. గ్రామపంచాయతీ వస్తున్న ఆదాయం అభివృద్ధికి నోచుకోని కాలనీలో వార్డుల్లో ఖర్చు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను కల్పించడానికి అవసరమైన డాక్టర్లను సిబ్బందిని నియమించాలని సిపిఎం డిమాండ్ చేసింది. మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఎన్నికల ముందు ప్రభుత్వం ప్రకటించిన విధంగా సొంత ఇంటి పథకం అమలు శ్రీకారం చుట్టాలని సిపిఎం డిమాండ్ చేసింది. సిపిఎం శాఖా మహాసభ సందర్భంగా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను మండల కార్యదర్శి మచ్చా రామారావు ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాఖ మహాసభలో పార్టీ మండల కమిటీ సభ్యులు కారం నరేష్, పొడుపుగంటి సమ్మక్క, దొడ్డి హరినాగవర్మ, పార్టీ నాయకులు వరలక్ష్మి, గోపాల్, షారుని సూరమ్మ, ప్రకాష్ సృజన్, విశ్వంత్ జయదీప్, అజిత్, నాగమణి పాల్గొన్నారు

## 30న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే

# పిడిఎస్‌యు బహిరంగ సభని జయప్రదం చేయండి




**చర్ల సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో పి.డి.ఎస్.యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ పి.డి.ఎస్.యు.50 వసంతాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని చర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. భారత విద్యార్థి ఉద్యమాలకు పి.డి.ఎస్.యు దిక్సూచిలా నిలిచిందని 50 ఏళ్ల లో విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ విద్యార్థుల హక్కుల కోసం శాస్త్రీయ విద్య సాధన సమసమాజ స్థాపనే ధ్యేయంగా పి డి ఎస్ యు పోరాడిందని పి.డి.ఎస్.యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ తెలిపారు. సోమవారం చర్ల ప్రభుత్వ జూనియర్ కలేజీలోపి.డి.ఎస్.యు50 వసంతాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని పోస్టర్ ఆవిష్కరణ సదస్సు నిర్వహించటం జరిగింది. సందర్భంగా కాంపాటి పృథ్వీ,మునిగేలా శివ ప్రశాంత్మాట్లాడుతూన క్సల్బరి శ్రీకాకుళం గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల ప్రేరణతో కత్తుల వంతెన పై నెత్తుటి కవాతు చేసిన పి.డి. ఎస్.యు. 50 యేండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎందరో విద్యార్థి రత్నాలైన జార్జిరెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాదశ్రీహరి, కోలాశంకర్, రంగవల్లి చేరాలు, రమణయ్య, సాంబయ్యలు తమ వేడి నెత్తురునుధార పోశారని గుర్తు చేశారు. పి డి యస్ యు ఆవిర్భావం నాటినుండి అధిక ధరలు అధిక ఫీజులకు వ్యతిరేకంగా ఆశ్రిత పక్షపాతం అవినీతికి వ్యతిరేకంగా కుల వివక్షతమతోన్మాదానికి వ్యతిరేకంగా మహిళలపై దాడులు సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్మెంట్ కై యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేపట్టిందని వారు తెలిపారు. ఈ క్రమంలో 50 ఏళ్ల తర్వాత కూడా భవిష్యత్ తరాలకు మరింత ఉత్తేజాన్ని కలిగిస్తూ పి.డి. ఎస్.యు. పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంఘటితంగా ఉద్యమించాలని విద్యార్థిలోకానికిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రమేష్ సురేష్, నరేందర్, రాంబాబు రాంప్రసాద్ ప్రవళిక, శ్రీలత సంప్రీన్ పాల్గొన్నారు

# చైర్మన్ డీవీ వాల్యూడ్ పాయింట్స్
# ఆసక్తిగా విన్న మంత్రి, ఐఏఎస్ అధికారులు








**ఇల్లెందు టౌన్ సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కోరం కనకయ్య అధ్యక్షతన సోమవారం ఇల్లందు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం సమీక్షా సమావేశం జరిగింది. ఇల్లందు మున్సిపాలిటీ లోని పలు సమస్యలు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కొన్ని విలువైన సూచనలను తీసుకెళ్ళారు. వేదిక మీద ఉన్న ముగ్గురు ఐఏఎస్ అధికారులు, ఒక ఐపిఎస్ అధికారి ఆసక్తిగా విన్నారు. చైర్మన్ డీవీ లేవనెత్తిన సమస్యలు పాయింట్ వైజ్ గా ఈ విధంగా ఉన్నాయి.

1. 76 జీఓ గురించి: ఇల్లందు పట్టణ పరిధిలో మూడు పర్యాయాలు 76 జీవో సంబంధించి అప్లై చేసినప్పటికీ రెవెన్యూశాఖ అధికారులు పట్టాలు ఇవ్వడం లేదన్నారు. రెవెన్యూ మంత్రి ఇక్కడే ఉన్నారు కాబట్టి ఇల్లందు పట్టణంలో దయచేసి ఇండ్ల పట్టాలపై మంత్రి పొంగులేటి దృష్టి సారించి ఈ యొక్క సమస్యను పరిష్కరించాలని కోరారు.

2. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ గురించి: ఇల్లందు మున్సిపాలిటీకి గత ప్రభుత్వం 240 డబుల్ బెడ్ రూమ్ గృహాలు మంజూరు చేసినప్పటికీ నేటి వరకు వాటి బేస్మెంట్ స్థాయి వరకే పూర్తయిందని, వాటిని అధికారులు దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసి పట్టణ ప్రజలకు అందజేయవలసిందిగా కోరారు.

3. ఆర్ అండ్ ఆర్ కాలనీలోని గిరిజన భవన్: 2018 నాడు అప్పటి ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించిన ఆర్ అండ్ ఆర్ కాలనీలోని గిరిజన భవన్ ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు తాళాలు కూడా తీయని పరిస్థితిలో ఉందని. అధికారులు దృష్టి సారించి దాని ఉపయోగంలోకి తీసుకురావాలని మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువెళ్లారు

4. పూర్తి అయినా పేదలకు అందని రాజీవ్ గృహకల్ప గృహాలు: ఏనాడో పూర్తి అయిన రాజీవ్ గృహకల్ప గృహాలు ఇప్పటివరకు ఏ ఒక్కరికి కేటాయించలేదు. ఎవరికి కేటాయించకపోవడం కారణంగా రాజీవ్ గృహకల్ప లోని గృహాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డంగా మారాయని, అధికారులు దృష్టి సారించి వెంటనే రాజీవ్ గృహకల్పలోని గృహాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని మంత్రి పొంగులేటి దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.

5. మున్సిపాలిటీకి సేకరించిన భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని: ఇల్లందు మున్సిపాలిటీ చరిత్రలో ఏ పాలకవర్గం చేయని ఘనత మా పాలకవర్గం చేసిందని తెలిపారు. ఇల్లందు మున్సిపాలిటీ సుమారు 30 నుండి 40 ఎకరాల అన్యాక్రాంత భూమిని సేకరించామని తెలియజేశారు. సేకరించిన భూమిని పరుల పాలు అవ్వదని అసలే 1/70 యాక్ట్ ఉన్న ఏరియా అని, ఉన్న కొంత భూమిని కూడా కాపాడుకొని మున్సిపాలిటీకి ఉపయోగించాలని తెలియజేశారు.

6. మిషన్ భగీరథ: ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ నీళ్లు ఇస్తున్నప్పటికీ కొన్ని కొన్ని వార్డులలో పైపులు వేయడానికి తవ్వి అవి అంతే మిగిలిపోయి ఉన్నాయని, 22 వ వార్డ్ వాటర్ ట్యాంకు కూడా పూర్తి కాలేదని వాటిని వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

7. జె కె కాలనీ లో వున్న లైబ్రేరినీ వెంటనే వాడకం లోకి తీసుకుని రావాలని మంత్రి ని, అధికారుల ను కోరడం జరిగింది.

8. డి ఎం ఎఫ్ టి నిధులు విడుదల అయినప్పటికి పనులు నిదానంగా నడుస్తున్నాయని, వాటిని త్వరగా పూర్తి చేయాలని కోరారు.

ఈ యొక్క కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, రాష్ట్ర టీజీఐడీసీ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, మహబూబాబాద్ కలెక్టర్, ఐ టి డి ఏ పీఓ, జిల్లా యంత్రాంగం అంతా పాల్గొన్నారు.

# ఇద్దరు నిషేధిత సిపిఐ మావోయిస్టు సభ్యులతో ఒక మహిళ కొరియర్ అరెస్ట్



**చర్ల సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని ఆర్ కొత్తగూడెం దానవాయిపేట గ్రామ శివారులో సోమవారం ఉదయం చర్ల పోలీసులు తనిఖీ చేస్తుండగా వరంగల్ నుండి వైద్య చికిత్సలు చేయించుకొని మరలా తిరిగి అడవిలోకి వెళ్తున్న ఇద్దరు నిషేధిత సిపిఐ మావోయిస్టు అజ్ఞాత దళ సభ్యులును ఒక మహిళా కొరియర్ని పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుండి నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ముఖ్యమైన పత్రాలను, విప్లవ సాహిత్యాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన వారి వివరాలు. కరటం జోగా అలియాస్ రాజేష్ బూరుగులంక గ్రామం కిష్టారం, సుక్మ జిల్లా చత్తీస్గడ్ ఇతను 1994 సంవత్సరం నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో చేరాడు. 1994 నుండి 1998 వరకు నాలుగు సంవత్సరాల పాటు కిష్టారం ఏరియా కమిటీలో పార్టీ సభ్యులుగా పనిచేశాడు 1998వ సంవత్సరంలో ఏరియా కమిటీ నెంబర్ గా ప్రమోషన్ పొంది 2006 వరకు కిష్టారం ఏరియా కమిటీలో పనిచేశాడు 2006 డివిసీఎం గా ప్రమోషన్ పొంది కిష్టారం, ఏరియా కమిటీ సెక్రటరీగా 2010 వరకు పనిచేయడం జరిగింది అదే సంవత్సరంలో సౌత్ బస్టర్ లోని ఎనిమిదో ప్లాటినం డివిజన్ కమిటీకి బదిలీ చేయడం 2013 వరకు అక్కడే పని చేశాడు 2013 నుండి 19 వరకు సౌత్ బస్టర్ డివిజన్ మిలటరీ విభాగానికి ఇన్చార్జిగా 2020 వరకు పని చేశాడు అనంతరం అదే సంవత్సరంలో డివిజన్ మిలటరీ విభాగానికి మరియు సాంకేతిక విభాగానికి ఇన్చార్జిగా పనిచేసి 2021 లో డీకే ఎస్ టూ సి లో ఎస్ జెడ్ సీ ఎంగా ఎదిగాడు తెలంగాణ చత్తీస్గడ్ రాష్ట్రాలలో ఇతనిపై 20 లక్షల రూపాయలు రివార్డు ఉంది. ఇతడు మోస్ట్ పార్టీ అగ్ర నాయకులతో కలిసి బీజాపూర్ మరియు సుక్మా జిల్లాల లో భద్రత బలగాలపై జరిపిన అనేక ఇన్సాత్మక ఘటనలో పాల్గొన్నాడు 1. 2010లో తాడిమెట్ల అటవీ ప్రాంతంలో భద్రత బలగాలపై దాడి చేసిన ఘటనలో 75 మంది పోలీసులు మరణించడం జరిగింది 2. 2014లో తోంగ్పాల్ అటవీ ప్రాంతంలో భద్రత బలగాలపై దాడి చేసిన ఘటనలో 11 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు 3. 2017లో జడ్జి అటవీ ప్రాంతంలో పోలీసు బలగాలపై కాల్పులు జరిపి 11 మంది ప్రాణాలు కోల్పోవడానికి గతంలో పాల్గొన్నాడు 4. 2018లో కిష్టారం అటవీ ప్రాంతంలో ఐ ఈ డి పేల్చి 9 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలో పాల్గొన్నాడు 5. 2020లో ఎర్రపల్లి అటవీ ప్రాంతంలో బిజిఎల్ ఆయుధం లో కాల్పులు జరిపిన ముగ్గురు ప్రాణాలు తీసిన ఘటనలో పాల్గొన్నాడు 6. 2020లో మినప భద్రత బలగాలపై కాల్పులు జరిపిన 17 మంది పోలీసులను చంపిన ఘటనలో పాల్గొన్నాడు7: 2021లో టేకుల గుమ్మ అటవీ ప్రాంతంలో కాల్పులు జరిపి 22 మంది పోలీసులు ప్రాణాలను తీసిన ఘటనలో పాల్గొన్నాడు8. 2022 చెన్నాపురం క్యాంప్ పై దాడి ఘటనలో పాల్గొన్నారు9: 2024 లో ధర్మారం చింతవాగు మరియు పామిడి సీఆర్పీఎఫ్ క్యాంపు లపై దాడి చేసిన ఘటనలో పాల్గొన్నారు10: 2024లో టి సి ఓ సి సమయంలో టేకులగూడెం సి ఆర్ పి ఎఫ్ క్యాంప్ పై దాడి చేసిన ఘటనలో పాల్గొన్నారు మరొక దళ సభ్యుడు. పూనం జోగల్ కొండపల్లి గ్రామం బీజాపూర్ జిల్లా చత్తీస్గడ్ ఇతను 2022లో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో చేరి సౌత్ బస్బార్ డివిజన్ జగురుగొండ ఏరియా కమిటీ లోని భాష కూడా ఎల్ఓఎస్ సభ్యునిగా పనిచేయడం అయినది ఏరియా కమిటీ సభ్యుడు శంకర్ మరియు ప్లాటినం సభ్యులు గంగ చుక్క ఉంగల ఆధ్వర్యంలో పనిచేయడం జరిగింది 2024 జూన్ నెలలో కటకం జోగాకు సహాయకుడిగా అతని వద్దకు వచ్చి అతనిని వైద్య చికిత్సలకు బయటకు తీసుకువస్తూ ఉండేవాడు ఇందులో భాగంగానే ఈరోజు వరంగల్ జిల్లాలో చికిత్స చేయించుకుని వస్తుండగా చర్ల పోలీసులకు పట్టు పడడం జరిగింది ఇతడు మోస్ట్ పార్టీ అగ్ర నాయకులతో కలిసి బీజాపూర్ జిల్లా సుక్మ జిల్లాలో భద్రత బలగాలపై జరిగిన హింసాత్మక ఘటనల్లో పాల్గొన్నాడు1. 2024లో ధర్మారం చింతవాగు మరియు కామెంట్ సిఆర్పిఎఫ్ క్యాంపు లపై దాడి చేసిన ఘటనలో పాల్గొన్నారు2. 2024లో టి సి ఓ సి సమయంలో టేకులగూడెం సిఆర్పిఎఫ్ క్యాంపు పై దాడి చేసిన ఘటనలో పాల్గొన్నారు చర్లకు చెందిన ఎం గీత గాయత్రి చర్ల మావోయిస్టు పార్టీ కొరియర్ ఈమె నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి సానుభూతిరాలుగా ఉంటూ కొరియర్ గా పనిచేస్తుంది నిషేధిత సిపిఐ మోస్ట్ పార్టీలో సీనియర్ క్యాడర్లలో పనిచేస్తూ 60 ఏళ్ల వయసు నిండిన వారు చాలామంది తీవ్ర ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారు సరైన వైద్య సదుపాయాలు అందక చికిత్స చేసుకోలేక సతమతమవుతున్నారు నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలోని అజ్ఞాత సాయుధ దళాల్లో పనిచేస్తున్న నాయకుల దళ సభ్యులు ముఖ్యంగా ఆరోగ్యం సహకరించని వారు పోలీసు వారి ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి మెరుగైన జీవితాన్ని గడపాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు లొంగిపోయి ప్రజాస్వామ్య అర్థం గా ప్రజల తరఫున పోరాడి నిర్మాణాత్మకంగా రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని అన్నారు నిందితులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముందు హాజరు పరిచారు నిషేధిత సిపిఐ మావోయిస్టులకు ఎవరు సహకరించొద్దని సహకరిస్తే అట్టి వారిపై గట్టిగా నిఘ ఉంచామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజు వర్మ ఎస్సై నర్సిరెడ్డి చర్ల పోలీసులు 141 సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు

# పాలేరు జేఎన్టీయూహెచ్‌లో వ్యక్తిగత అవగాహనా సదస్సు








**ఖమ్మం, నవభూమి, సెప్టెంబర్23:** జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాల నందు వ్యక్తిగత అవగాహన సదస్సు ఏర్పాటు పాలేరు జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాల నందు వ్యక్తిగత అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే వెంకటేశ్వరరావు, రిజిస్ట్రార్ జేఎన్టీయూహెచ్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల జీవన ప్రగతికి అవసరమైన, ప్రయోజకరమైన విషయాలను ఈ సదస్సు ద్వారా విద్యార్థులకు వ్యక్తిగత అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ వి వెంకటేశ్వర రెడ్డి బిక్స్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఇంజనీర్ జెఎన్టియు డాక్టర్ బి రవీంద్రారెడ్డి, ప్రొఫెసర్ డైరెక్టర్, అటానమస్ కాలేజస్, జేఎన్టీయూహెచ్ నోడల్ ఆఫీసర్, డాక్టర్ డి.రమేష్, ప్రొఫెసర్ సీఎస్ సీ మరియు ప్రిన్సిపల్ జేఎన్టీయూహెచ్ యూసీఈ, పాలేరు కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల నిర్మాణానికి దరఖాస్తు గడువు పొడిగించండి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్



**అశ్వాపురం సెప్టెంబర్ 23 నవభూమి:** అశ్వాపురం మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అశ్వాపురం మండలంలోని పేద ప్రజలకు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అర్హులైన ప్రజాలు మరుగుదొడ్లు నిర్మాణానికి అప్లై చేసుకునే తేది రేపే చివరి రోజు అని చెప్పడం మరుగుదొడ్లు లేని ప్రజలకు పంచాయతీ సెక్రటరీలు గానీ, అధికారులు గానీ ఎలాంటి విషయం తెలియజేయకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున మండల ఎంపీడీవో ఇది గమనించి మరుగుదొడ్లను అప్లై చేసుకునే గడువు పొడిగించి అర్హులైన ప్రజలందరికీ అందించాలని, మండల బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు

## పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ

# పనులు వెంటనే పూర్తి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు
- యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి మంగళవారం పంట పొలాలకు నీళ్లు అందించాలి
- పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులను మంత్రి జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలన







**ఖమ్మం, నవభూమి, బ్యూరో, సెప్టెంబర్23:** పాలేరు ఎడమ కాల్వ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి మంగళవారం నాడు రైతులకు సాగునీరు అందజేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మంత్రి పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పరిశీలించి జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పునరుద్ధరణ పనులు పూర్తి చేసి రైతులు ఇబ్బంది పడకుండా మంగళవారం నాటికీ సాగునీరు అందించాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల పరిశీలన కార్యక్రమంలో మంత్రి వెంట ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, ఇఇ అనన్య, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రజా ఉద్యమాలతో పార్టీని బలోపేతం చేస్తాం

- సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్



**బోనకల్, నవభూమి, సెప్టెంబర్ 23:** ప్రజా సమస్యల పరిష్కారానికై, ప్రజా ఉద్యమాల ద్వారానే సిపిఐ పార్టీని బలోపేతం చేస్తామని సిపిఐ జిల్లా సమితి సభ్యులుతూము రోషన్ కుమార్అన్నారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ గ్రామశాఖ కార్యదర్శులు సంయుక్త సమావేశం సిపిఐ నాయకులు కొంగర భాస్కరరావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ముందుగా సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పార్టీ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టి, భవిష్యత్ కార్యక్రమాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా తూము రోషన్ కుమార్ మాట్లాడుతూ.... మండలంలో ఏ గ్రామంలోనైనా కమ్యూనిస్టుల జోలికి వస్తే సహించేది లేదని, అనేకమంది అమరవీరులు త్యాగాల ఫలితంగా నిలిచిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. రానున్న రోజుల్లో అనేక ప్రజాఉద్యమాలు నిర్మించి సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు నేటి నుంచే గ్రామాల్లో పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ లో వంద సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో అమరజీవి తూము ప్రకాశరావు భవన్ ను ప్రారం భిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్, సిపిఐ నాయకులు బోళ్ల ప్రసాదరావు, గుంపుల జయరాజు, శాఖ కార్యదర్శులు ఏలూరి పూర్ణచంద్రరావు, బుర్రినాగేశ్వరరావు, బెజవాడ నరేష్, యంగల పెద్దరమేష్, గుడిద కృష్ణ, ఏనుగు రవికుమార్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విలీన గ్రామాల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు



**(1వపేజీ తరువాయి)** క్వింటాల్ కు వెయ్యి రూపాయలు నష్టం వచ్చినప్పటికీ తడిచిన పెసర్లను మద్దతు ధరపై కొనుగోలు చేశామని తెలిపారు. మొక్కజొన్నలు, సోయా, పొద్దు తిరుగుడు, కందులు, ఎర్ర జొన్నలు మొదలగు పంటలకు మార్కెట్ లో ధర లేని సమయంలో వేల కోట్ల నష్టం వచ్చినప్పటికీ రైతులను నిలబెట్టాలని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. 15వ డివిజన్ కార్పొరేటర్ కరుణ ప్రతిపాదనల మేరకు విలీన గ్రామాల అభివృద్ధికి కోటి 35 లక్షల మంజూరు చేస్తున్నామని అన్నారు. ఎస్సీ కాలనీలో పూర్తి స్థాయి సిసి రోడ్, డ్రైయిన్లు వేయాలని అన్నారు. పెండింగ్ అభివృద్ధి పనులకు నిధులను త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, సహాయ కమీషనర్ సంపత్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఇబ్బందులు రానివ్వొద్దు

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**

**జిల్లా కలెక్టర్, కమిషనర్లతో తుమ్మల బేటీ**





**ఖమ్మం,నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 23:** ఖమ్మం నగరంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమీషనర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో సోమవారం సమావేశమయ్యారు. నీటి ఎద్దడి సమస్య పరిష్కారం, తదితర సమస్యలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మున్నేరు వరదల వల్ల మరమ్మత్తుకు గురైన మోటార్ల వల్ల నగరంలోని తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రిలోగా సమస్యను పరిష్కరించి, నీటి సమస్య రానివ్వకుండ చూడాలని అధికారులను ఆదేశించారు.

## ఆశ స్కాలర్ షిప్‌లకు దరఖాస్తు చేసుకోండి

**కారేపల్లి ,నవభూమి, సెప్టెంబర్ 23 :-** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారు అందిస్తున్న స్కాలర్ షిప్ లకు దరఖాస్తు చేసుకోవాలని ఖమ్మం జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (షేరు) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు, 6వ తరగతి నుండి ఇంటర్ మీడియట్ చదువుతున్న విద్యార్థులకు రూ. 15 వేలు, డిగ్రీ విద్యార్థులకు రూ. 50 వేలు పీజీ విద్యార్థులకు రూ. 70 వేలు ఐఐటి విద్యార్థులకు రూ. 2 లక్షలు, ఐఐఎం విద్యార్థులకు రూ. 7 లక్షల 50 వేల చొప్పున సంవత్సరానికి అందచేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు గత సంవత్సరంలో సాధించిన పరీక్ష ఫలితాల్లో 75 శాతం మార్కులు పొంది కుటుంబ వార్షిక ఆదాయం రూ. 3 లక్షల లోపు కలిగిన భారతీయ విద్యార్థులందరికీ ఈ స్కాలర్ షిప్ లకు చేసుకోవడానికి అర్హులన్నారు. అర్హత ఆసక్తి గల విద్యార్థులు అక్టోబర్ 1లోపు వెబ్సైట్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కొరకు 9000255330 నంబర్ కు సంప్రదించాలని కోరారు.

## సభ్యత్వ నమోదు ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట సెప్టెంబర్ 23 నవభూమి:** దమ్మపేట మండలం రాచూరుపల్లి మల్కారం పంచాయతీలలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు ప్రక్రియను సోమవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరిశీలించి మహిళా నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సొంగా ఏసుమణి, యాట్ల రాజ్యలక్ష్మి, రావూరి రమణ తదితరులు పాల్గొన్నారు

## నిర్లక్ష్యంగా వ్యవహరించిన

# ఎన్ఎస్‌పి అధికారులపై చర్యలు తీసుకోవాలి

- **తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు**



**బోనకల్, నవభూమి, సెప్టెంబర్ 23:** నాగార్జున సాగర్ ఎడమ కాలువ మరమ్మత్తులు సకాలంలో జరపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు తమ్మారపు భద్రయ్య గృహం వద్ద రైతు సంఘం మండల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... మరమ్మత్తుల అంచనాను ముందుగా ప్రభుత్వానికి నివేదిక అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి, పనులను సకాలంలో పూర్తిచేయకపోవడంతోనే సాగర్ ఎడమ కాలువ గండ్లు పడాయన్నారు. గత కొన్నేళ్లుగా నీటిని విడుదల చేయాల్సి దానికంటే తక్కువ నీటిని విడుదల చేస్తూ అధికారులు అరకొర మరమ్మత్తులు చేశారని విమర్శించారు. జిల్లా ఇంచార్జి మంత్రితో సహ జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు ఇప్పటికైనా దృష్టి సారించి యుద్ధప్రాతిపాదికన పనులు చేపట్టి మరమ్మత్తులు పూర్తి చేసి నీటిని విడుదల చేయాలని కోరారు. అతి భారీ వర్షాలకు జిల్లాలో 20 వేల ఎకరాలు పంటలు దెబ్బతిన్నాయని, సాగర్ నీరు సకాలంలో పంటలకు అందకుంటే మరో 2 లక్షల ఎకరాలు నష్టపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్ నీరు అందక నష్టపోయిన రైతులకు రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బోళ్ల ప్రసాదరావు, కొంగర భాస్కరరావు, బిసి హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు అకెన పవన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యంగల ఆనందరావు, గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## నా ఖమ్మం కోసం - నేను' కార్యక్రమానికి వచ్చిన

# విరాళాలను జవాబుదారీ తనంతో వినియోగిస్తాం

- **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**
- **75 క్వింటాళ్ల బియ్యం, పప్పు, 20 వేల రూపాయల నగదు విరాళం అందజేత**
- **గ్లోబల్ హై స్కూల్ విద్యార్థులను, టీచర్లను అభినందించిన అదనపు కలెక్టర్**






**ఖమ్మం కలెక్టరేట్,నవభూమి, సెప్టెంబర్ 23:** నా ఖమ్మం కోసం నేను కార్యక్రమానికి వచ్చిన విరాళాలను జవాబుదారీతనంతో వినియోగిస్తామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. సోమవారం నా ఖమ్మం కోసం నేను అనే నినాదంతో వరద బాధితుల సహాయార్థం నాగులవంచకు చెందిన శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు, కళాశాల చైర్మన్, డైరెక్టర్, ఉపాధ్యాయులతో కలిసి సేకరించిన 2.75 క్వింటాళ్ల బియ్యం, పప్పు, వంట నూనె, ఇతర సామాగ్రి, 20 వేల రూపాయల నగదును జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ఖమ్మంలో వచ్చిన వరదల నేపథ్యంలో బాధితులకు సహాయం చేసేందుకు ఖమ్మం ప్రజలు ముందుకు వచ్చేలా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆలోచన మేరకు “నా ఖమ్మం కోసం నేను”అనే వినూత్న కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని అన్నారు . వరద బాధితుల సహాయార్థం గ్లోబల్ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు ముందుకు రావడం చాలా ప్రశంసనీయమని, వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. “నా ఖమ్మం కోసం నేను”అని చేపట్టిన కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని, పౌరుల నుంచి ఇప్పటి వరకు 14 లక్షల రూపాయలు, కొన్ని టన్నుల ఆహారపు సామాగ్రి విరాళం క్రింద వచ్చాయని అన్నారు. నా ఖమ్మం కోసం నేను కార్యక్రమం క్రింద వచ్చిన విరాళాలను వరద బాధితుల విద్య, వైద్యం కోసం వినియోగించడం జరుగుతుందని తెలిపారు. విరాళం క్రింద వచ్చిన ప్రతి రూపాయిని ఎలా వినియోగిస్తున్నామో జవాబుదారీతనంతో తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ దీక్ష రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా

# ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కరించాలి

- **వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ సెప్టెంబర్ 23 నవభూమి జిల్లా ప్రతినిధి-** జిల్లా లో ప్రజావాణి ద్వార వచ్చే దరకాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కారించడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలిసి ప్రజల నుండి 179 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలన్నారు. రైతు రుణమాఫీ, భూమి సమస్యలు అధికంగా వస్తున్న క్రమంలో మండల స్థాయిలో పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు రుణ మాఫీపై వస్తున్న ఫిర్యాదుల పట్ల వ్యవసాయ అధికారులు పరిశీలించి రుణ మాఫీ కాక పోవడానికి గల కారణాలను తెలుసుకొని సమస్య పరిష్కార దిశగా పని చేయాలని కలెక్టర్ సూచించారు.

# మంచినీటి సహాయకుల సేవలు అభినందనీయం

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంచినీటి గ్రామ సహాయకుల నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం జరిగిన మంచినీటి నాణ్యత శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరై గ్రామాలలో మంచినీటి సహాయకులు చురుకుగా పనిచేస్తే గ్రామాలలో ప్రజలకు వ్యాధులు రాకుండా అడ్డుకట్ట వేయొచ్చు అన్నారు. గ్రామాలలో గ్రామ మంచినీటి సహాయకులు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ ,ఇంట్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ నలిని తిరుమలేష్ పాల్గొని గ్రామాలలో ప్రతిరోజు మంచినీటి ట్యాంకుల వద్ద ప్రజలకు వ్యాధులు రాకుండా క్లోరినేషన్ చేయాలని మంచినీటి గ్రామ సహాయకులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ బ్రహ్మదేవ్ శివయ్య అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ వెంకటస్వామి,వసంత నీటి నాణ్యత ప్రయోగశాలల టెక్నీషియన్స్ వరుణ్ నజీర్ ప్రవీణ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో పాల్గొన్న కొత్తగూడెం కు చెందిన క్రీడాకారులు 4 బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులు సోమవారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయస్థాయిలో కూడా మన జిల్లాకు మంచి పేరు తేవాలని అభినందించారు. కొత్తగూడెం కి చెందిన ఏ.వందన డిస్కస్ త్రో, హెపటాదిలిన్ లో రెండు బంగారు పథకాలు, సిహెచ్.వేదశ్రీ కిడ్స్ జావలింగ్ త్రో లో ట్రయాత్లను లో రెండు బంగారు పతకాలు, జే.దీక్షిత్ షాట్ పుట్ లో బంగారు పతకాలు సాధించడం జరిగింది, పతకాలు సాధించిన క్రీడాకారులను, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ కే సారంగపాణి,జిల్లా సెక్రెటరీ మహిధర్,చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జాతీయ క్రీడాకారులు చుంచుపల్లి మండలం సిపిఐ పార్టీ కౌన్సిల్ మెంబెర్.బాబ్జి, అథ్లెటిక్స్ కోచ్ దుంపల మల్లికార్జునరావు సుష్మ భాయ్,జాతీయ క్రీడాకారులు వంశీ అభినందించారు.

# ఖమ్మం జిల్లా నిరుద్యోగులకు శుభవార్త

**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 23** ఖమ్మం జిల్లా నందు గల ఆయుష్ రెగ్యులర్ వైద్యాశాలలో 19 పురుషులు, 19మంది మహిళా యోగా %అఅర్‌తీబఖ్షీశీతీ% మొత్తం 38 పోస్టులకు 30.09.2024 రోజు ఉదయం 10 గల నుండి హెూమియో వైద్యాశాల మామిళ్ళగూడెం ఖమ్మం నందు ఇంటర్వ్యూ లు నిర్వహించి 19 మందిని కాంట్రాక్టు బేసిక్ ద్వారా నియామకాలు చెపడతామని ఖమ్మం జిల్లా హెచ్ డబ్ల్యూ సి ఇంచార్జ్ డా కె.పద్మావతి గారు ఒక ప్రకటలో తెలియజేసారు సెలక్షన్ కమిటీ సభ్యులుగా అడిషనల్ డైరెక్టర్ హైదరాబాద్ , రీజనల్ డిప్యూటీ వరంగల్, డా కె.పద్మావతి, డా కనకలక్ష్మి సభ్యులు గా నిర్వహిస్తారు కావునా నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు లోకల్ వాళ్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును తెలియజేసారు

# పాల్వంచలో ముగిసిన జిల్లా స్థాయి టెన్నిస్ టోర్నమెంట్

- ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే
- బొర్ర నరేష్ దంపతులను సన్మానించిన కూనంనేని
- వర్షం ఆటంకంతో ఇరుజట్లని విజేతలుగా ప్రకటించిన అసోసియేషన్





**పాల్వంచ సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధి లోని శ్రీనివాస కాలనీలో నిర్వహించిన జిల్లాస్థాయి టెన్నిస్ టోర్నమెంట్స్ ఆదివారం రాత్రి తో ముగిశా యి. క్రీడాలముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను అసోసియేషన్ ఘన స్వాగతం పలికింది. క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల పట్ల శ్రద్ధ వహిస్తున్న పిల్లలను, విద్యార్థి దశ నుండి క్రీడల్లో నైపుణ్యత చూపేలా చూడాలన్నారు. అదేవిధంగా చదువులో కూడా రాణించాలని అన్నారు. అటు విద్య, ఇటు క్రీడ ఉంటేనే జీవితంలో క్రమశిక్షణ అనేది వస్తుందని అన్నారు. టెన్నిస్ మైదానానికి ప్రాథమికంగా ఏ విధమైన సహాయం కావాలన్నా ఎమ్మెల్యే నిధుల నుండి ఏర్పాటు చేస్తానన్నారు. టెన్నిస్ తో పాటు బాస్కెట్ బాల్ కోర్టు కూడా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సౌత్ ఆఫ్రికాలో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పని చేస్తున్న ప్రస్తుత కొత్తగూడెం నివాసి అయిన బొర్రా నరేష్ ను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కు జిల్లా టెన్నిస్ అసోసియేషన్ మెమొంటో అందచేశారు. పిల్లల విభాగం లో మొదటి విజేత ప్రవస్తి, ద్వితీయ విజేతగా భాను శ్రీ, తృతీయ విజేతగా దేశ్వంత్ లకు బహుమతులు అందజేశారు. పలుమార్లు వర్ష ఆటంకం వల్ల 45 సంవత్సరాలు పైబడిన వారిలో భద్రాచలం టీం నుండి సలీం, దిలీప్ వర్సెస్ ఏటిపి టీం నుండి అన్నం వెంకటేశ్వర్లు, డాక్టర్ యుగంధర్ రెడ్డి, అదే విధంగా 35 సంవత్సరాల పై వయస్సు ఉన్న వారిలో నవభారత్ టీం నుండి నాగరాజు, అశోక్ వర్సెస్ ఏటీపీ నుండి భాస్కర్, కబీర్లను విజేతలుగా ప్రకటించారు. విజయవంతంగా మిగిసిన టోర్నమెంట్ వేడుకల సందర్భంగా జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ టోర్నమెంట్ కు సహకరించిన ఏటీపీ సభ్యులందరికీ, ఇంతటి గొప్ప కార్యక్రమానికి నా వెంటే ఉండి చేయూతనిచ్చినందుకు ప్రతిఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా విజేతలకు బహుమతులు స్పాన్సర్ చేసి తమ గొప్పతనాన్ని చాటుకున్న బిఎస్ రావు కు, అసోసియేషన్ సీనియర్ క్రీడాకారులకు టీషర్ట్స్ అందించిన కృష్ణారావు, పిల్లలకు టీషర్ట్స్ అందించిన అబ్బాస్ ఎంటర్ప్రైజెస్ యాజమాన్యానికి , పాల్వంచ టెన్ని స్ అసోసియేషన్ సీనియర్, జూనియర్ క్రీడాకారులకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న తరాలకు టెన్నిస్ క్రీడను అందించాలన్న మా సంకల్పానికి తల్లిదండ్రులు ఇస్తున్న మద్దతును ధన్యవాదాలు తెలిపారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళుతున్న బొర్రా నరేష్ దంపతులను సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

# స్వచ్ఛమైన నీళ్ల వల్ల అతిసారా కలరా టైఫాయిడ్ వ్యాధులు నివారించవచ్చు

- ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి





**పాల్వంచ సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** గ్రామాల లోని ప్రజలకు స్వచ్ఛమైన మంచినీళ్లను అందించడం ద్వారా అతిసారా, కలరా, టైఫాయిడ్ వంటి వ్యాధుల నుండి నివారించవచ్చునని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి సూచించారు. మిషన్ భగీరథ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు మండల పరిధి లోని తోగూడెం గ్రిడ్ లో నాలుగు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో సోమవారం అయన పాల్గొని మాట్లాడుతూ శిక్షణ లో నేర్చుకున్న ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తెలుసు కొని వాటిని అమలు చేయాలన్నారు. అనంతరం గ్రిడ్ డిఈ సాయి మాట్లాడుతూ మంచినీటి క్వాలిటీ చెక్ చేయటం, హ్యాండ్ పంపు రిపేరు, క్లోరినేషన్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమంలో భాగంగా మండల పరిధి లోని ప్రభాత్ నగర్ గ్రామ పంచాయతీలో గల గుత్తి కోయ గ్రామంలో ఓ ఇంటికి ముగ్గులు వేసి, అందంగా అలంకరించి, స్వచ్ఛత ప్రాధాన్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నారాయణ, ఏఈ నీలావతి, ల్యాబ్ కెమిస్ట్ రామకృష్ణ, ఏపీవో పోరండ్ల రంగా, ఏపిఎం రాంబాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీ బాబు, క్షేత్ర సహాయకులు సామ్రాజ్యం, స్వప్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 23 ( నవభూమి):** భీమారం మండల కేంద్రం లో బీజేపీ మండల అద్యక్షులు బోర్లకుంట శంకర్ మండలంలోని అంకుషాపూర్ బూత్ 126, కొత్తపెల్లి 129, మద్దికల్ 130, భూతులలో సభ్యత్వ నమోదు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాడెం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దుర్గం జెనార్దన్, మండల సభ్యత్వ కోకన్వీనర్లు ఆకుదారి శంకర్, ఏల్పుల సతీష్, శక్తికేంద్రం కన్వీనర్ సెగ్గెం మల్లేష్, ఆకుదారి మల్లేష్, చెంద్రయ్య, మధు, మహిళ మోర్చ అధ్యక్షురాలు మేడి విజయ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి కార్యాలయం ప్రారంభించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్



**దమ్మపేట సెప్టెంబర్ 23 నవభూమి:** దమ్మపేట మండల కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ సోమవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా బిజెపి పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ కన్వీనర్ గొట్టిపూళ్ళ దుర్గాశ్రీనివాస్ ఆధ్వర్యంలో దమ్మపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీజేపీ పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగా కిరణ్ మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు, అలానే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకోని ఇప్పటినుండే సిద్ధం కావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, అదేవిధంగా బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవాలని, నాయకులు కష్టపడి సభ్యత్వ నమోదు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ శ్రీవర్ధన్ రెడ్డి, పోనిశెట్టి వెంకటేశ్వరావు, కొలికపోగు ముసలయ్య, కుంజా ధర్మ, భిక్షపతి, ముసుగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ భిక్షమయ్యను అభినందించిన డీఎస్పీ రెహమాన్



**కొత్తగూడెం సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** ఇటీవల హైదరాబాదులో జరిగిన వినాయక చవితి నిమర్జనం లో గుర్తు తెలియని వ్యక్తి పెద్ద కత్తితో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడంతో అతని వద్ద ఉన్న కత్తిని తీసుకొని అతడిని అదుపులో తీసుకున్న కానిస్టేబుల్ బిక్షమయ్య ను సోమవారం కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, మూడవ పట్టణ సిఐ శివప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా బిక్షమయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. శ్రద్ధతో తన కర్తవ్యాన్ని నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని డి ఎస్పీ రెహమాన్ అన్నారు. భవిష్యత్తులో బిక్షమయ్య మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 2 టౌన్ సిఐ రమేష్,ఎస్సై రామలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ఎస్ఐ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు

**పాల్వంచ సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** మావోయిస్టు వారోత్సవాల సందర్బంగా మండల పరిధి లోని ఉల్వనూరు పరిసర ప్రాంతాలలో రూరల్ ఎస్ఐ ఆధ్వర్యంలో సోమవారం వాహన తనిఖీలు చేపట్టారు. పాల్వంచ నుండి ఉల్వనూరు కు వెళ్లే రహదారి లో ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ ఐ సురేష్, పోలీస్ సుబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి అదనపు కలెక్టర్
- జిల్లా ప్రధాన ఆసుపత్రి తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

**ఖమ్మం నగరం,నవభూమి, సెప్టెంబర్ 23:** ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్, జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్, విధులకు వైద్యులు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. ఓ.పి., ఫార్మసీ, తల్లి పాల కేంద్రం, వార్డులు పరిశీలించారు. రోగులతో మాట్లాడి, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, వైద్యాధికారులు, సిబ్బంది, ఉన్నారు.









# సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనులకు అందాలి

**కొత్తగూడెం (భద్రాచలం) సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే నిరుపేద గిరిజన కుటుంబాలకు జీవనోపాధి కల్పించడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజనులకు అందే విధంగా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన గిరిజన దర్బార్ లో ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో డేవిడ్ రాజు అర్జీలు స్వీకరించి, ఐటీడీఏ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎక్కువ శాతం గిరిజనులు పోడు భూముల పట్టాల కొరకు, గిరి వికాసం ద్వారా సబ్సిడీపై కరెంటు, బోరు, మోటార్ల కొరకు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు, అలాగే భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ,గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి బోరు, మోటార్లు ఇప్పించుట కొరకు, మారుమూల ప్రాంత గిరిజన గ్రామాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం, కరెంటు ఇప్పించుట కొరకు, నూతనంగా మత్స్య సొసైటీలు ఏర్పాటు కొరకు, గురుకులం కళాశాల, పాఠశాలలో ఏఎన్ఎం పోస్టులు ఇప్పించుట కొరకు, మరియు వితంతు,



ఒంటరి మహిళ, ఆసరా పెన్షన్లు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలో ఇప్పించుట కొరకు, అలాగే దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో మరియు ఆన్లైన్ ద్వారా నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా తప్పనిసరిగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

# దుగ్గినేనికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**ఏనుకూరు, నవభూమి, సెప్టెంబర్ 23 :** మండల పరిధిలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన దుగ్గినేని రామారావు ప్రమాదవశాత్తు ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందారు. సోమవారం ఆయన దశదిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, నాయకులు వేముల కృష్ణ ప్రసాద్, వడ్డే నారాయణరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, మేడ ధర్మారావు, గుర్రం రవి, నల్లమల శివకుమార్, మాలోత్ నరసింహారావు, ముక్తి వెంకటేశ్వర్లు, కొనకంచి రామకృష్ణ, కొనకంచి వెంకటేశ్వర్లు, ఎల్లమద్ది జనార్ధన్, సౌంద్, తాళ్లూరి నరసింహారావు, మాదినేని లెనిన్, జనార్ధన్, దుగ్గిన



రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లలకు రూ.5 వేల గౌరవ వేతనం ఇవ్వాలి



**టేకులపల్లి సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి :** మానిఫెస్టోలో ప్రకటించినట్లు రేషన్ డీలర్లలకు ఐదు వేల గౌరవ వేతనం అమలు చేయాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు ఊకె శేఖర్ రావు, ప్రధాన కార్యదర్శి ఎల్.దేవుసింగ్, ఉపాధ్యక్షులు బి.రామా, కోశాధికారి బి.బాలు ఎంపి పోరిక బలరాం నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరాసఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీలర్లు సంతులాల్, ఎల్.చందర్, వెంకన్న, హేమచందర్, కళ్యాణ్, బాలు, హన్మకొండజిల్లా అధ్యక్షులు మోహన్ పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లకు మెస్ చార్జీలు పెంచాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్



**పాల్వంచ సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ పై చిత్త శుద్ధి చూపాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్ అన్నారు. సోమవారం స్థానిక చంద్ర రాజేశ్వర రావు భవన్ లో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో చదువుకునే విద్యార్థులు గిరిజన, పేద విద్యార్థులని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని అజిత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా విద్యార్థి సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించడంలో ప్రభుత్వం విఫలం చెందుతుందని 2016 -17 సంవత్సరాల లో ఆనాడు ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మెనూనే ఆనాడు ఉన్న ధరలకు అనుగుణంగా మెనూ చాట్ మాత్రమే ఇప్పటికి కూడా హాస్టల్లో పెడుతున్నారని, కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో కాలం మార్పు అనుగుణంగా సరుకులు కూరగాయల ధరలు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగటం వల్ల సంక్షేమ రంగం లో అనేక సమస్యలు నెలకొన్నాయని, కాబట్టి విద్యార్థులకు వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్నా, ఇంకా సంక్షేమ రంగం పై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించ చలేదని అజిత్ అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మెస్ చార్జీలు పెంచాలని అజిత్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల సుజన్, నాయకులు రాజు, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజల నుండి 6 దరఖాస్తుల స్వీకరణ పరిష్కారానికి కృషి చేస్తాం

**నర్సాపూర్ నవభూమి:** కొల్చారం మండలానికి సంబంధించిన ప్రజావాణిలో దరఖాస్తులను సత్వరమే పరిష్కరించడానికీ అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తహసిల్దార్ గఫార్ మియా స్పష్టం చేశారు. సోమవారం నాడు తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమనికి ఆరు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. భూ సమస్యలు పేరు మార్పిడిలు తదితర అంశాలపై వచ్చినటువంటి ఫిర్యాదులను పరిష్కరించాలని సిబ్బందికి సూచించినట్లు తహసిల్దార్ పేర్కొన్నారు.

# నాలుగు లేబర్ చట్టాలను తక్షణమే రద్దు చేయాలి

- లేబర్ పత్రాలను దగ్ధం చేసిన కార్మికులు
- కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మిక వర్గం ఉద్యమించాలి






**ములకలపల్లి సెప్టెంబర్ 23 నవభూమి:** ములకలపల్లి మండల కేంద్రంలో సెప్టెంబర్ 23 బ్లాక్ డే పాటిద్దాం... సందర్భంగా బిజెపి ప్రభుత్వం తీసుకోచ్చిన నాలుగు లేబర్ నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎమ్ డి యూసఫ్, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, ఐ ఎఫ్ టి యు మండల నాయకులు కోర్సా రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని కార్మిక సంఘాలు సెప్టెంబర్ 23 సోమవారం నాడు బ్లాక్ డే సందర్భంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్ టి యు, ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి లేబర్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. అనంతరం తాసిల్దార్ పుల్లారావు కి మెమొరండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీలకమైన కోవిడ్ సమయంలో బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ నల్ల చట్టాలను తీసుకొచ్చి కార్మికుల నడ్డి విరించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఆనాడు బ్రిటిష్ పాలకులపై పొరాడి తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చి కార్మికుల సంపదను పెట్టుబడి దారులకు అప్పజెప్పే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని నాలుగు లేబర్ చట్టాలను అమలు చేసే ప్రయత్నం ఉపసర్వించుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ లు అమలు జరిగితే కార్మిక వర్గం 8 గంటల పని విధానం, యజమాన్యంతో భేరసారాలు ఆడే ఒప్పందాల హక్కు,ప్రస్తుతం ఉన్న కార్మికులకు రక్షణ చట్టాలు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. కార్మిక హక్కులను కాలరాసి,యాజమాన్యాలకు లాభం కలిగించే విధంగా ఈ లేబర్ నాలుగు చట్టాలు ఉన్నాయని అన్నారు. కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం కలిగించాలని,స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్ కె జాబ్బార్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి ఓరుగంటి శ్రీను, పుష్పా, జయ, పద్మ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డును ఎత్తివేయాలి

- ప్రజల ఆందోళనకు సిపిఐ పూర్తి మద్దతు
- జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 23:** ప్రజలు రోగాల బారీనపడేందుకు కారణమవుతున్న రాపర్తి నగర్ డంపింగ్ యార్డును వెంటనే ఎత్తి వేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ డిమాండ్ చేశారు. దాదాపు ఐదు కాలనీల పరిధిలోని వేలాది మంది -ఇబ్బందులుపడుతున్నా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని స్పందించకపోతే సిపిఐ పక్షాన -ఆందోళనను ఉదృతం చేస్తామని ఆయన తెలిపారు. నాలుగు రోజులుగా డంపింగ్ యార్డును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ -ఆందోళన చేస్తున్న స్థానికులకు సోమవారం దీక్షా శిబిరం వద్దకు చేరుకుని దీక్షలకు సంఘీభావం ప్రకటించారు. నగరంలోని చెత్తను ఇక్కడకు తీసుకు వచ్చి వేయడం ద్వారా దుర్గంధం వస్తుందని డంపింగ్ యార్డు చుట్టూ ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శ్వాసకోశ వ్యాధులకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ప్రసాద్ తెలిపారు. ఆందోళనలు జరిగినప్పుడు అధికార యంత్రాంగం ముఖం చాటేయడం ఆ తర్వాత షరామామూలే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రసాద్ ఆరోపించారు. డంపింగ్ -యార్డు మార్చకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. మద్దతు తెలిపిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, మేకల శ్రీనివాస్ తదితరులు ఉండగా దీక్షల్లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బోడా వీరన్న, వివిధ పార్టీల నాయకులు పగడాల నాగేశ్వరరావు, గాలి క్రాంతి కుమార్, నాగాచారి, పాలడుగు నాగేశ్వరరావు, రాము, వెంకన్న, బానోత్ చంద్రరావు, -విజయ, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నల్లమోతు కోటేశ్వరరావు, శెట్టి రవీందర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. డంపింగ్ యార్డును నిరసిస్తూ జరిగిన ఆందోళనకు ఇడ్లీ గరం బండ్ల సంఘం, లంబాడ పోరాట హక్కుల సమితి తదితర సంఘాలు మద్దతు నిచ్చాయి.

# విద్యుత్ ఉద్యోగులకు ఆర్టిజన్లకు దసరా ఇన్సెంటివ్ ఇవ్వాలి

- హెచ్ -142 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కెవి రామారావు



**పాల్వంచ సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** దసరా పండుగ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టిజన్లకు 15 రోజుల ఇన్సెంటివ్ ను, జులై నుంచి రావలసిన డి ఏ ను ట్రాన్స్కో, జెన్కో యాజమాన్యలు విడుదల చేయాలని హెచ్ 142 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె వి రామారావు డిమాండ్ చేశారు. సోమవారం కేటీపీఎస్ కాంప్లెక్స్ లోని యూనియన్ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రామారావు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలలో గతంలో దసరా పండగకు 15 రోజుల ఇన్సెంటివ్ ను విద్యుత్ ఉద్యోగులకు ఇచ్చే ఆనవాయితీ ఉండేదని, కానీ గత యాజమాన్యం ఐదు సంవత్సరాల నుండి ఇన్సెంటివ్ ను నిలిపి వేశారని అన్నారు. ఇప్పుడు నూతనంగా విద్యుత్ యజమాన్యలకు కొత్త సిఎండి లు బాధ్యతలు తీసుకోవటం శుభపరిణామంగా భావిస్తూ, ఈసారన్నా విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టిజన్లకు దసరా పండుగ పురస్కరించుకొని 15 రోజుల ఇన్సెంటివ్ ను మంజూరు చేయాలని, అదే విదంగా జులై నుండి రావలసిన డిఏ ను విడుదల చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి మల్లు బట్టి విక్రమార్క కు, జన్కో ట్రాన్స్కో సీఎం డి రోనాల్డ్ రోస్ లకు లేఖలను పంపించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఎస్ శ్రీనివాసచారి, డి సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, ఎస్ నాగభూషణం, ఎర్రగడ్డ ప్రసాద్, వేణు, తొళ్ళెం కోటేశ్వరరావు, ఉపేందర్, పివి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 151 సీఆర్పీయాఫ్ పోలీసులు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం





**చర్ల సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో గత కొన్నేళ్లుగా నక్సల్ ప్రభావితప్రాంతాల్లో ఇంటెన్సివ్ యాంటీ నక్సల్ ఆపరేషన్‌లలో మోహరించిన సైనికులు ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. వారు ఈ ప్రాంతం యొక్క భద్రత మరియు మానవ సేవలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. బీజాపూర్ జిల్లా చింతవాగు క్యాంపు 151 బెటాలియన్ సిఆర్పిఎఫ్ క్యాంపు లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించబడింది. కమాండెంట్ శ్రీ రాజీవ్ కుమార్ నేతృత్వంలో సెకండ్ ఇన్ కమాండ్ సిండే నితిన్ శివ దాస్ అసిస్టెంట్ కమాండెంట్ శివ శంకర్ రెడ్డి ఇన్స్పెక్టర్స్ సబ్ ఇన్స్పెక్టర్స్, ఇతర సైనికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జామ, మామిడి ఉసిరి వేప తదితర మొక్కలు నాటారు. కమాండెంట్ రాజీవ్ కుమార్ చెట్ల ఉపయోగం ఆవశ్యకత గురించి సైనికులకు వివరించారు. అలాగే 151వ బెటాలియన్‌లో 5000 మొక్కలు నాటేందుకు తీర్మానం చేశామని, అందులో ఇప్పటి వరకు వివిధ ప్రాంతాల్లో 4000 మొక్కలు నాటామని వాటిని 151 సీఆర్పీయాఫ్ లోని సైనికులు సంరక్షిస్తున్నారని తెలిపారు

## నూతన ఎస్ఐను కలిసిన మండల బీఆర్ఎస్ నాయకులు




**అశ్వారావుపేట రూరల్ సెప్టెంబర్ 23 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఛార్జ్ తీసుకున్న సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) యయాతి రాజు ని మర్యాదపూర్వకంగా కలిసిన అశ్వారావుపేట మండల బిఆర్ఎస్ నాయకులు, అశ్వారావుపేట మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఎస్సైని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, మండల నాయకులు యుఎస్ ప్రకాష్ రావు, తాడేపల్లి రవి, మందపాటి మోహన్ రెడ్డి, జుజ్జురాపు శ్రీరామమూర్తి, నారం రాజశేఖర్, నక్కా రాంబాబు, రాంబాబు, యువజన నాయకులు, మోటూరి మోహన్, సోమనీ రమేష్, గంధం ఆనంద్, శ్యామ్, సోషల్ మీడియా ఇన్చార్జి తగరం హరీ కృష్ణ, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ మృతదేహానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

**కారేపల్లి ,నవభూమి, సెప్టెంబర్23:** ఫారెస్ట్ డి.ఆర్.ఓ చాందావత్ సురేష్ గుండె పోటుతో ఆదివారం ఖమ్మంలో మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ సురేష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.రాములు నాయక్ వెంట అజ్మీరా వీరన్న,మేకల యాదగిరి,జరుపల ప్రసాద్,బాణోత్ చిన్న,మాలోత్ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిటెక్ ద్వితీయ ఫలితాల్లో సాయిస్ఫూర్తి అగ్రస్థానం








**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 23 :** బీటెక్ రెండవ సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాల్లో గంగారంలోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఊటుకూరు శేష రత్నకుమారి తెలిపారు. సోమవారం హైదరాబాదులోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ వార్షిక పరీక్షా ఫలితాలు విడుదల చేశారు. వాటిలో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచి కళాశాల ఘనతను పునరావృతం చేసారని ఆమె అన్నారు.

బ్రాంచీల వారీగా విద్యార్థులు సాధించిన ఫలితాలు ట్రిపుల్ ఈ లో షేక్ రహీమత్ పాషా 8.6/10, కనపర్తి గోపీచంద్ 8.55/10,
మెకానికల్ ఇంజనీరింగ్ లో మోరంపూడి హిమంత్ 8.35/10, జి రామకృష్ణ, 8.2/10,
ఈసిఈ లో మానికల సాయి కిరణ్ 8.9/10, తొర్లపాటి రమ్య 7.8/10,
సియస్ సి లో ఎన్ ఇందు 8.95/10, పాలెం హరికీర్తి 8.8/10,
సిహెచ్ వి ఎస్ అమృత వాగ్దేవి 8.8/10,
సియస్ యంలో షేక్ సమీరా 9.1/10,
చిరుమామిళ్ల వర్షిణి 8.95/10, ఏఐ,డీఎస్ లో చెన్ను సాయిమైథిలి 8.75/10 పందిటి తేజశ్రీ 9.05/10, సెమిస్టర్ గ్రేడ్ పాయింట్స్ అవేరేజ్ ( ఎస్ జిపిఏ) తో బ్రాంచీల వారీగా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులు, తల్లీదండ్రులు, విద్యార్థినీ,విద్యార్థుల కృషి అభినందనీయమన్నారు..కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ పరిధిలో మంచి అకాడమిక్ ఎక్సలెన్స్ ను సాధించే బహుకొద్ది కళాశాలల్లో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఉండటం గర్వకారణమన్నారు.మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులను అభినందించారు. కళాశాల పరీక్షల విభాగాధిపతి డాక్టర్ పాముల శేఖర్ బాబు అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలి

- ఐఎఫ్టియు జిల్లా నాయకులు కొమరం శాంతయ్య, యాసారపు వెంకన్న

**గుండాల సెప్టెంబర్ 23 నవభూమి:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ సోమవారం గుండాల మండల కేంద్రంలో పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కార్మిక సంఘాల నాయకులు తాహసిల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా నాయకులు కొమరం శాంతయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు యాసారపు వెంకన్న, ఐఎఫ్టియు ఏరియా కమిటీ కార్యదర్శి గడ్డం రమేష్ లు మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం బ్రిటిష్ పాలకులపై కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను అణిచివేయటంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని విటీని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. వేతన కోడ్, వర్కింగ్ కండిషన్ కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్లను అమలు జరిపితే కార్మికులకు ఉన్న ప్రస్తుత రక్షణలన్నీ కోల్పోయి యాజమాన్యాల దయా దాక్షిణ్యాలపై ఆధారపడి జీవించాల్సి వస్తుందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్లలోకార్మిక హక్కులను కాలరాసి, యాజమాన్యాలకు లాభం కలిగించే అనేక అంశాలు ఉన్నాయని, ఇప్పటికే



యాజమాన్యాలకు అనుకూల నిర్ణయాలు జరుగుతున్నాయని, ఈ నాలుగు కోడ్ల అమలు అయితే కార్మిక హక్కులన్నీ రద్దు అవుతాయని వారన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మికులను నష్టపరిచే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని లేని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఉద్యమాలు బలోపేతం చేస్తాయని వారు సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు మొక్క నరీ, గడ్డం కృష్ణ, మాడే సంతోష్, పూనెం సాంబశివరావు, కల్తీ రాంబాబు, యాప రామస్వామి, మానాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం

- బస్వాపూర్ గ్రామస్థులతో ర్యాలి నిర్వహించిన కార్యదర్శి రాకేష్

**కాటారం,సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలోని మేడిపల్లి,బస్వాపూర్ గ్రామాలలో గల దుకాన యజమానులకు ప్లాస్టిక్ వినియోగించ వద్దని,పూర్తిగా నిషేధించ.బడినదని కార్యదర్శి రాకేష్ తెలిపారు.సోమవారం మేడిపల్లి, బాస్వాపూర్ గ్రామాలలో పలు దుకాణాలలో తనకీలు నిర్వహించి ప్లాస్టిక్ వాదద్ధని తెలియజేసారు. అన్ని షాప్ లో యజమానులు ఇట్టి నిషేధాన్ని పాటించాలని కోరారు. ప్లాస్టిక్ కవర్లు, పాలతీన్ కవర్లు,ప్లాస్టిక్ గ్లాస్ లు,ప్లేట్స్ మొదలగునవి షాప్ లలో వినియోగిస్తున్నట్లు తెలిస్తే షాప్ యజమానికి 1000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు.మళ్ళీ అదే విధంగా దొరికితే షాప్ లైసెన్సు రద్దు చేసి సీజ్




చేయడం జరుగుతుందన్నారు.గ్రామస్థులతో కలిసి గ్రామాలలో ప్లాస్టిక్ వద్దు - తట్టు సంచులే ముద్దు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.దుకాణదారు లు,వినియోగదారులు,గ్రామ ప్రజలు సహకరించి మన మేడిపల్లి గ్రామ పంచాయతీ ని కాటారం మండలం లోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి వ్యాపారస్తులును, గ్రామస్తులను కార్యదర్శి రాకేష్ కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్, పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో వైద్య ఆరోగ్య శిబిరాలు



**టేకులపల్లి సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో చింతోని చెలక తండ, బద్దుతండ, కొండంగులబోడు, కోయగూడెం, బేతంపూడి, వజ్జోనిగూడెం, బోడు కొత్తగూడెం గ్రామాల్లో సోమవారం వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాల్లో అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి, చికిత్సను అందించటం జరిగింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు వ్యాధులు బారిన పడకుండా ఉండడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ, సూపర్వైజర్లు గుజ్జ విజయ, కౌసల్య, సింగ్, నాగుబండి వెంకటేశ్వర్లు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ధరణి, ఇంద్రజ, చందన, ఏఎన్ఎంలు వీరభద్రమ్మ, కమల, నాగలక్ష్మి, రమా కుమారి, అరుణ కుమారి, లక్ష్మిబాయి, సుజాత, వెంకటరమణ, స్రవంతి, స్వప్న, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆకస్మిక తనిఖీ



**అశ్వాపురం సెప్టెంబర్ 23 నవభూమి:** అశ్వాపురం మండలం పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డిఐఈఓ) హెచ్,వెంకటేశ్వరరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సోమవారం తనిఖీలో భాగంగా అసెంబ్లీలో పాల్గొనడం జరిగింది. ప్రతి తరగతి గదిలో అధ్యాపకుల బోధనా క్లాసులను పరిశీలిస్తూ విద్యార్థుల సమస్యలను తెలుసుకుని వారితో ముఖా ముఖి నిర్వహించి వారికి తగు సూచనలు తెలియజేయడం జరిగింది. అనంతరం కళాశాల సిబ్బంది తో మీటింగ్ ఏర్పాటు చేసి రికార్డులను పరిశీలించడం జరిగింది సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యన్. శేషు బాబు, లెక్చరర్ లు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో
# పాల్వంచ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు

**కొత్తగూడెం /పాల్వంచ సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** నవ లిమిటెడ్ పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం పాత పాల్వంచ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లో దంత వైద్య పరీక్షలను రోహిణి ఫౌండేషన్ హైదరాబాద్ సహకారంతో ఈ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిప్యూటీ డి .ఎం. హెచ్. ఓ. డాక్టర్ జి.సుకృత మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం ఇలాంటి దంత వైద్య శిబిరాన్ని నవ లిమిటెడ్ ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జనరల్ మేనేజర్ సి.ఎస్.ఆర్. ఎం.జి. ఎం. ప్రసాద్ మాట్లాడుతూ నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో పాల్వంచ పరిధిలోని కొమ్ముగూడెం ,కరకవాగు, పాలకోయ తండా, పాత పాల్వంచ విద్యార్థులకు దంత వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు 1060 మంది విద్యార్థులకు ఈ దంత పరీక్షలు నిర్వహిస్తున్నారు. రోహిణి ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ అలేఖ్య మాట్లాడుతూ ఓరల్ కేర్ ఐరన్ హెల్తీ చైల్డ్ అనే కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు సంబంధించిన దంత పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ సురేష్ చంద్ర ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం సత్యనారాయణ రెడ్డి నవ మొబైల్ టీం సభ్యులు కే .రాజేశ్వరరావు, కే. రాజేష్, ఎస్ .శ్రీకాంత్, ఎస్ .శ్రీనివాసరావు, కె .వెంకయ్య ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.












# విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే జార ఆదినారాయణ
- తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే



**అశ్వారావుపేట రూరల్ సెప్టెంబర్ 23 నవభూమి:** అన్నపురెడ్డిపల్లి మండలకేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ బాలికల కళాశాలను సోమవారం అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ సందర్శించి ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాన్ని స్వయంగా పరిశీలించి విద్యార్థులతో మాట్లాడుతూ దీక్ష పట్టుదలతో చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. అలాగే కళాశాలకు కావలసిన ఫర్నిచర్ త్వరలో ఏర్పాటు చేసి డిజిటల్ క్లాసులు నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ ముఖ్యంగా విధులు నిర్వహించే సమయంలో మొబైల్ ఫోన్ వాడటం వలన ఆ ప్రభావం పిల్లల మీద పడుతుందని దానివల్ల బోధించే సమయం తగ్గిపోవడం వలన విద్యార్థులకు నష్టం జరిగే ప్రమాదం ఉన్నదని తన దృష్టికి వచ్చినందున తమ అభ్యర్థనగా విధినిర్వాహణలో మొబైల్ ఫోన్ కి దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ సూచనని పాటించి మొబైల్ ఫోన్ కు దూరంగా ఉంటామని ఎమ్మెల్యే కి హామీ ఇచ్చారు.



# జోనల్ గేమ్స్ ప్రారంభోత్సవంతో పండగ వాతావరణం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

**బూర్గంపాడు సెప్టెంబర్ 23 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో జరుగుతున్న జోనల్ గేమ్స్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జోనల్ గేమ్ కన్వీనర్ రవిలాదేవి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం స్టేజ్ పై విద్యార్థులు సాంప్రదాయ నృత్యం చేసి వందనం చేశారు. అనంతరం అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పాల్వంచ,ములకల పల్లి, బూర్గంపహాడ్ మండల విద్యార్థులు గౌరవ వందనం చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే పాయం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి హెచ్ఎం, జోనల్ కన్వీనర్ రవిలా దేవి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నా, పీటీ, పీఈడి లు శాలువాలు కప్పి మెమోటం ఇచ్చి సన్మానం చేశారు. అనంతరం ఆటలను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలా రెడ్డి, ఎంఈఓ సమ్మయ్య, ప్రధానోపాధ్యాయులు, జోనల్ కన్వినర్ రవిలాదేవి, ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరీ నరేష్,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నా, సీనియర్ లెక్చలర్ సిహెచ్ నాగేశ్వరావు,అదేవిధంగా పలువురు అధికారులు, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పలువురు మండల నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



# స్వచ్ఛత భారత్ సారపాకలో నీ అడ్రస్ ఎక్కడ!



**బూర్గంపాడు సెప్టెంబర్ 23 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం, సారపాక గ్రామంలో మెయిన్ రోడ్డు పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఇష్టా రాజ్యం గా చేత్త వేయాడం వలన ఆ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాళ్ల ఆవేదన అర్థం చేసుకునే వారు లేరు అని ,ఎన్ని సార్లు కంప్లైంట్స్ ఇచ్చినా పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారు అని గ్రామస్తులు మనోవేదనకు గురౌతున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న బూర్గంపహాడ్ మాల మహానాడు మండల అధ్యక్షుడు తుమ్మల.కిరణ్ కుమార్ అక్కడి వెళ్లి ఆ ప్రాంతాన్ని పరిశీలించగా దుర్వాసన ,దోమలతో నిడివుంది. పరిసర ఇండ్ల ప్రజలు దిని వాలన అనారోగ్యం బారిన పడుతున్నామని ఆవేదన చెందారు. దీని పై గతంలో కలక్టర్ స్వచ్ఛ భారత్ కార్యక్రమం ప్రతీ గ్రామాల్లో 100 శాతం జరగాలని అదేశించటం జరిగింది.కానీ గ్రామాల్లో మారుమూల ప్రాంతాలలో సైతం ఇచ్చినటువంటి నోటీసులు జారిచేసిన్నారు. ప్రస్తుతం ఈ సమస్య సా నడిబొడ్డున నెలకొంది. మరి కలెక్టర్ గారు ఇచ్చినటువంటి స్వచ్ఛ భారత్ ఆదేశాలు గాలికి వదిలేశారు...??? ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు తుమ్మల కిరణ్ కోరారు.

# ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు కుమారి ఆంటీ 50 వేల విరాళం

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి సీఎం చంద్రబాబుకు చెక్కు అందచేసిన కుమారి ఆంటీ



**హైదరాబాద్ నవభూమి బ్యూరో :**వరద బాధితుల సహాయార్థం ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్ కు గుడివాడ పట్టణానికి చెందిన కుమారి ఆంటీ 50వేల చెక్కును ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి సీఎం చంద్రబాబుకు క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం అందచేశారు ఈ సందర్భంగా ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకు కుమారి అంటే చేసిన కృషిని ఎమ్మెల్యే రాము సీఎం చంద్రబాబుకు వివరించారు అనంతరం కుమారి ఆంటీ మరియు కుటుంబ సభ్యులతో సీఎం చంద్రబాబు కొద్దిసేపు ముచ్చటించారు నమ్ముకున్న కష్టంతో గుర్తింపు పొందిన కుమారి ఆంటీ ఆదర్శప్రాయురాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అభినందించారు

# తెలంగాణలో దేవాలయాలయాలను అపవిత్ర కాకుండా చర్యలు తీసుకోవాలి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23(నవభూమి ప్రతినిధి)** టీటీడీలో లడ్డూని అపవిత్రం చేసి అందులో జంతువుల అవశేషాలను కలిపి భక్తుల పవిత్రతను దెబ్బతీసినందుకు ఈరోజు టిటిడి బోర్డుకు దేవాదాయ శాఖకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది అదే విధంగా తెలంగాణ రాష్ట్ర దేవాలయాలను కాపాడాలని దేవాలయ పవిత్రతను ప్రసాదాలను అందించాలని వినతిపత్రంలో కోరారు.

# ఈరోజు బొడ్డెమ్మ పండగ

- బొడ్డెమ్మ అంటే ఏంటి..?
- ఈ వేడుకను వివిధ ప్రాంతాల వారు ఎలా జరుపుకుంటారు

**ఖమ్మం నవభూమి సెప్టెంబర్ 23:** బొడ్డెమ్మ బొడ్డెమ్మ ఉయ్యాలో నీ బిడ్డ పేరేమి ఉయ్యాలో నీ బిడ్డ నీలగౌరు ఉయ్యాలో నిచ్చమల్లె చెట్టైసె ఉయ్యాలో
చెట్టుకు చెంబెడు ఉయ్యాలో నీళ్లయినా పోసె ఉయ్యాలో
కాయలు పిందెలు ఉయ్యాలో గనమై ఎగిసె ఉయ్యాలో
బొడ్డెమ్మ బిడ్డ నీలగౌరి మల్లె చెట్టును నాటిందట.
దానికి కాయలు పిందెలు కాసాయట.
ఈ పాటను ఎన్నో ప్రాంతాల్లో ఎన్నో రీతుల్లో పాడుతుంటారు.
శివుని భార్యయైన గౌరమ్మను తమ ఆడ బిడ్డగా భావిస్తూ... ఆమె శివుని సన్నిధికి చేరినట్లుగా పాడుకుంటారు.
బొడ్డెమ్మ పండగ అనేది ప్రాంతాల వారిగా కొన్ని కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయి.
కొన్ని ప్రాంతాలలో అమావాస్యకు ఐదు రోజుల ముందు బహుళ దశమి తిథి నుండి ప్రారంభిస్తే ఇంకొన్ని ప్రాంతాలలో మూడు రోజుల ముందు బహుళ ద్వాదశి నుండి బొడ్డెమ్మను పేర్చుకుంటారు. ఇంకొన్ని ప్రాంతాలలో భాద్రపద బహుళ అమావాస్య (మహాలయ) ముందు ప్రారంబమై ఈ తొమ్మిది రోజులు బొడ్డెమ్మను పూజించి, ఆడి పాడి తొమ్మిదవ రోజున అంటే మహాలయ అమావాస్య రోజున నిమజ్జనం చేస్తారు. మహాలయ అమావాస్య నుంచి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు బతుకమ్మను జరుపుకుంటరు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో బొడ్డెమ్మను నాలుగు రకాలుగా తయారుచేస్తారు.'బొడ్డెమ్మ' అనే పేరుకు 'బొట్టె', బొడిప', పొట్టి అనే పర్యాయ పదాలు ఉన్నాయి. 'బొడ్డ' అనే పదానికి 'అత్తిచెట్టు' అనే మరో అర్థం కూడా ఉంది. దీన్నే మేడిచెట్టు, ఉదంబర చెట్టు అని పిలుస్తారు. సాధారణంగా సంతానం కలగాలని, వివాహం కుదరాలని ఉదంబరాన్ని పూజిస్తుంటారు. ఆపరంగా ప్రకృతిని కూర్చి ఈ ఉదంబర / మేడి పూజనే 'బొడ్డపూజ' గా మారి ప్రచారం పొందిందని అనుకోవచ్చు. బొడ్డెమ్మ ఆటపాటలను 'గర్భా' నృత్యంతో పోల్చవచ్చు. 'గర్భా' అంటే 'గొబ్బి' అని ఒక అభిప్రాయం. గొబ్బిరీతిలో బొడ్డెమ్మ కూడా కన్నెపిల్లలు, పిల్లలతో పూజలందుకుంటుంది. గిరిజనులు నిర్వహించే పండగలలో 'కన్నెపిల్లలు, బాలికలు ఎంతో సంబురంగా తమ పెళ్లి ఘనంగా, మంచిగా జరగాలని కొలిచే పండగ 'థీజ్ పండగ'. ఈ పండగను కూడా 9 రోజులు (ఇంచుమించు) కన్నెలు నిర్వహిస్తారు. ఈ 9 రోజులు సాయంకాలం ఆడి పాడుతుంటారు. థీజ్ పండగకు బొడ్డెమ్మ, బతుకమ్మ పండగలకు కూడా పోలిక ఉందని చెప్పవచ్చు.


బొడ్డెమ్మను తయారు చేసుకునే విధానాన్ని బట్టి నాలుగు రకాలుగా ప్రాంతాల వారిగా తయారు చేస్తారు అవి


1. పీట బొడ్డెమ్మ
2. గుంట బొడ్డెమ్మ
3. పందిరి బొడ్డెమ్మ
4. బాయ బొడ్డెమ్మ

పీట బొడ్డెమ్మ చెక్కపీటపై పుట్టమన్నును ఐదు దొంతర్లుగా వేస్తూ పైన కలశాన్ని పెట్టడం 'పీట బొడ్డెమ్మ' ప్రత్యేకత. పీట బొడ్డెమ్మ పీట బొడ్డెమ్మను చెక్కపీటపై పుట్టమన్నుతో చేస్తారు. పుట్టమన్నుతో ఐదు దొంతరులుగా గుండ్రంగా ఒకదానిపై ఒకటి వేస్తారు. దొంతర్లలో అడుగున ఉన్నది పెద్దదిగా మిగిలినవి చిన్నవిగా వరుసకమంలో ఉంటాయి. దీని చుట్టూ మళ్ళీ ఐదు పెడుతారు. గిన్నెలో బియ్యం పోసి పసుపు ముద్ద గౌరమ్మను అందులో పెట్టి పసుపు కుంకుమ అలంకరిస్తారు. ఆ గిన్నెను బొడ్డెమ్మ శిఖరభాగాన ఉంచుతారు. ఈ విధంగా చేసిన బొడ్డెమ్మ చుట్టు తిరుగుతూ సాయంకాలం వేళ ఆట ఆడి దేవుని ముందు పెడతారు. చివరిరోజు పీట మీద నుండి బొడ్డెమ్మను తొలగించి నీటిలో నిమజ్జనం చేస్తారు. గుంట బొడ్డెమ్మ గుంటల రూపంలో ఉండే బొడ్డెమ్మను 'గుంట బొడ్డెమ్మ' అంటారు. మనిషి అడుగు పడని చోట ఒక గుంటను తవ్వి దాని చుట్టూరా ఐదు చిన్న గుంతలను తవ్వుతారు. ఈ గుంతలన్నింటినీ పూలతో అలంకరిస్తారు. ప్రతి మధ్య గుంటలోని పూలను తీయకుండా చిన్న గుంటల్లోని పూలను మాత్రం తీసి ఒక పాత్రలో పెట్టి నీటిలో వేస్తారు. దీనినే 'అంపుట' అంటారు. పందిరి బొడ్డెమ్మ పుట్టమన్నుతో బొడ్డెమ్మను చేస్తారు. ఇంటి ముందు చిన్న పందిరి వేసి దాన్ని సీతాఫలం ఆకులతో కప్పుతారు. ఆ పందిరి క్రింద పేడతో అలికి ముగ్గులు వేస్తారు. పందిరి మధ్య నుండి ఒక సీతాఫలాన్ని, ఒక మొక్కజొన్న కంకిని దారాలతో కట్టి కిందికి వేలాడదీస్తారు. వాటి కింద ముగ్గుల మధ్య బొడ్డెమ్మను అలంకరించి పెడతరు. కొన్ని పూలు చల్లి పసుపు గౌరమ్మను బొడ్డెమ్మ పక్కన అమర్చుతారు. ఆ విధంగా పందిరి కింద నిలుపు కోవడం వలన దీన్ని 'పందిరి బొడ్డెమ్మ' అని పిలుస్తారు. ఈ పందిరి బొడ్డెమ్మను పూజించి, ఆడి పాడి తొమ్మిదవ రోజున నిమజ్జనం చేస్తారు. బాయి బొడ్డెమ్మ బావిలాగా గొయ్యి తయారు చేసే బొడ్డెమ్మను 'బాయి బొడ్డెమ్మ' అని అంటారు. బావిలాగా ఒక చిన్న గొయ్యిని తవ్వి మట్టిని తీసి అదే మట్టితో ముద్దలు చేస్తారు. నాలుగు ముద్దల చొప్పున బావికి నాలుగు వైపుల పెడతారు. ఆ బావి మధ్య ఒక వెంపలి చెట్టును నాటుతారు. చుట్టూ ఉన్న గద్దెలపై పువ్వులు వేసి పూజిస్తారు. చివరిరోజు ఈ పూలన్నింటినీ నీటిలో నిమజ్జనం చేస్తారు.

సేకరణ. ఆమంచి సురేష్ శర్మ

# ఏపీ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.25 లక్షలు విరాళం





**బూర్గంపాడు సెప్టెంబర్ 23 నవభూమి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధికి తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 25 లక్షలు విరాళం అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని ఆయన కార్యాలయంలో కలిసి 25 లక్షలు చెక్కును అందించారు. ఇటీవల భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళం అందించినట్లు తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య తెలిపారు. తమ కుమారులు ప్రవాస భారతీయులు డాక్టర్ తాళ్లూరి రాజా శ్రీకృష్ణ, తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయ శేఖర్ సౌజన్యంతో ఈ సాయం అందించినట్లు పేర్కొన్నారు. మునుముందు మరింత సహకారం అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ వల్లూరుపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, తూము రామిరెడ్డి పాల్గొన్నారు. వరద బాధితుల కోసం సహాయం అందించిన ట్రస్ట్ బాధ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు.

# భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులుగా మెంగార్తి అనిల్ కుమార్

- రైతు సమస్యలపై నిరంతర పోరాటం
- జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**మెదక్ ప్రతినిధి నవభూమి-** మెదక్ జిల్లా రైతుల సమస్యలపై పార్టీలకు అతీతంగా కృషి చేస్తానని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు గా మెంగార్తి అనిల్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాల యంలో భారతీయ కిసాన్ సంఘ్ తెలంగాణ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో మెదక్ జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఎన్నిక చేశారు. భారతీయ కిసాన్ సంఘ్ మెదక్ జిల్లా అధ్యక్షులు గా మెంగార్తి అనిల్ కుమార్,ప్రధాన కార్యదర్శి గా రాజేశ్వర్ రెడ్డి, కోశాధికారిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గా లింగం, నాగోజి, కార్యదర్శి గా మైసయ్య, సహాయ కార్యదర్శి గా నర్సింలు, యువ ప్రముఖులు గా భాను, చందర్ యాదవ్, మార్కెట్ అసోసియేట్ గా సుభాష్,విద్యుత్, రెవెన్యూ లు గా నాగరాజు గౌడ్, లక్ష్మారెడ్డి, ఎన్నికయ్యారు.

# గూడెం ఆంజనేయులు ముదిరాజ్ మృతి బాధాకరం

## తాలూకా ముదిరాజ్ సంఘం కన్వీనర్ మంగ వెంకటేష్, యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ అంత్యక్రియలకు ఐదువేల ఆర్థిక సహాయం







**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఫరూక్నగర్ మండలం చౌలపల్లి కురువ గూడెం ఆంజనేయులు ముదిరాజ్ అయ్యవారిపల్లి వాగులో చేపల వేటకు వెళ్లి చిక్కుకొని ప్రమాదవశాత్తు చనిపోవడం అత్యంత బాధాకరమని షాద్నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం కన్వీనర్ మంగ వెంకటేష్ ముదిరాజు, తాలూకా ముదిరాజ్ సంఘం యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫరూక్నగర్ మండల్ అధ్యక్షులు కుడుముల బాలరాజు, కుల పెద్దలు పైలయ్య, చింతగూడెం అంజయ్య, రాములు, తంగేడు పల్లి శంకర్, కార్యవర్గ సభ్యులు గుడాల గిరిబాబు, అశోక్ చౌలపల్లి జంగయ్య చౌల్లపల్లి గ్రామస్తులతో కలిసి సోమవారం గవర్నమెంట్ హాస్పిటల్ లో బాలిక కుటుంబ సభ్యులను ఓదార్చారు. పోస్టుమార్టం జరిగే వరకు అక్కడే ఉండి చౌలపల్లి ఆంజనేయులు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయంఅందజేయడం జరిగిందని తెలిపారు. సంఘం తరపున తాలూకా ముదిరాజ్ సంఘం ఎల్లప్పుడు వారి కుటుంబానికి సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. తాలూకా యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ మాట్లాడుతూ చెరువులు, కుంటలు నిండుకున్నాయని, ముదిరాజ్ మత్స్యకారులు తగు జాగ్రత్తలు పాటించలన్నారు. ఫరక్ నగర్ మండల అధ్యక్షులు కుడుముల బాలరాజు మాట్లాడుతూ ఆపద సమయంలో ఎల్లప్పుడూ, తాలూకా ముదిరాజ్ సంఘం బాధితులకు అండగా ఉంటుందని అన్నారు.

# ఎయిడ్స్ కంట్రోల్ ఎంప్లాయిస్ యూనియన్ కాళేశ్వరం జోన్ ఇంచార్జిగా గాదె రమేష్



**కాటారం,సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి :** తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ కాలేశ్వరం జోనల్ ఇన్చార్జి గా గాదె రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు జాయింట్ యాక్షన్ కమిటీ సమన్వయంతో తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షునిగా టి.శివ ప్రసాద్, కార్య నిర్వాహక అధ్యక్షులుగా ఏ.రంజిత్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా సి.శ్రీదేవి రెడ్డి, కోశాధికారిగా రవి ఎన్నికయ్యారు.కాలేశ్వరం జోనల్ పరిధిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,మంచిర్యాల జిల్లా, పెద్దపెల్లి జిల్లా,ములుగు జిల్లా లు ఉన్నాయి. జిల్లాల పరిధిలో యూనియన్ కార్యకలాపాలను విస్తృతంగా నిర్వహించుటకు జోనల్ ఇన్చార్జిలను నియమించారు.2005 నుంచి జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న సమీకృత సలహా పరీక్ష కేంద్రం (ఐ సి టి సి) లో కౌన్సిలర్ గా గాదె రమేష్ ప్రస్తుత జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు.కాలేశ్వరం జోనల్ ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా గాదె రమేష్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకంతో తాను యూనియన్ పటిష్టతకు,సభ్యుల సంక్షేమానికై పాటు పడుతానని అన్నారు.

# అమ్మ దయ ఉంటే లోకం అంతా సుభిక్షంగా ఉంటుంది

■ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల





**పాల్వంచ సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** అమ్మల కన్న అమ్మ పెద్దమ్మ దయతో లోకం అంతా సుభిక్షంగా ఉంటుందని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అక్టోబర్ మూడవ నుండి ప్రారంభం కానున్న శ్రీదేవి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేయనున్న ఉత్సవాల మండప నిర్మాణపు పనులకు కొత్వాల కర్ర పూజ చేశారు. స్థానిక పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని బొల్లోరి గూడెం రామాలయంసెంటర్ వద్ద భద్రకాళి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీదేవి నవరాత్రుల ఉత్సవాల పనులను సోమవారం కొత్వాల కర్ర పూజ చేసి ప్రారంభించారు. పూజారి ఫణి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా శుభమే జరుగుతుందన్నారు. నిత్యం అమ్మ వారిని కొలిస్తే ఆ ప్రాంతమంతా సస్య శ్యామలమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నాయకులు వై వెంకటేశ్వర్లు, ఉత్సవ నిర్వాహకులు పత్యం సురేష్, యస్వంత్, సత్తెనపల్లి శ్రీకాంత్, కంటే సాగర్, ముడిగే సాయి, సంఘ అశోక్, చిప్పా సత్యం, నల్లబోతు సాయి, ఇమ్మడి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ చక్రవర్తిది ముమ్మాటికి హత్యే..?

■ న్యాయం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం

■ తాము చెప్పినట్టే పిటిషన్ రాయాలంటూ సిఐ వత్తిడి విలేకరుల సమావేశంలో మృతిని బంధువుల ఆవేదన




**ఖమ్మంనగరం, నవభూమి, సెప్టెంబర్ 23 :** మా కుమారుడు కళ్యాణ చక్రవర్తి ది ఆత్మహత్య కాదు ముమ్మాటికి హత్యేనని మృతిని తండ్రి మల్లినేని ప్రసాద్, బాబాయిలు మల్లినేని భాస్కర్, వెంకటేశ్వర్లు, మామయ్య వెంకటనారాయణ ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... మల్లినేని కళ్యాణ్ చక్రవర్తి (29) గతంలో ఖమ్మంలో ఉద్యోగం చేశాడు. ఆ సమయంలో తన స్నేహితులకు అప్పుగా డబ్బులు ఇచ్చాడన్నారు. ఈనెల 15న ఇందిరానగర్లో గతంలో తాను కిరాయికి ఉన్న రూమ్ దగ్గరకు డబ్బుల వసూళ్లకు వెళ్లి అడిగినప్పుడు ఇద్దరు బుల్లెట్ పై బెదిరించారని కొందరు స్థానికులు చెప్పారని ఆరోపించారు. ఖమ్మం వచ్చిన కళ్యాణ్ చక్రవర్తి సాయంత్రం 4:15 గంటలకు కనస్ట్రక్షన్ జరుగుతున్న బిల్డింగ్ మీద నుండి పడి చనిపోతే రాత్రి 7:45 కి పోలీసులు సమాచారం ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహాన్ని అన్నం శ్రీనివాసరావు ద్వారా మార్చురుకి తరలించారన్నారు. కానీ మృతుని తల వెంట్రుకలు గోడపై అతికి ఉన్నాయని, రెండు కాళ్లు, చేయి విరిగిపోయి ఉన్నప్పటికీ ఆత్మహత్యగా సృష్టిస్తున్నారని బాధను వ్యక్తం చేశారు. కళ్యాణ్ చక్రవర్తి ఆత్మహత్య చేసుకునే అంత పిరికివాడు కాదని అప్పు తీసుకున్న వారి నుండి డబ్బులు వసూలు చేయడానికే ఖమ్మం వచ్చాడని అన్నారు. ఖమ్మం టూ టౌన్ లో ఆత్మహత్య కాదు ఇది హత్య అని ఫిర్యాదు చేయటానికి వెళితే అక్కడ సీఐ నేను చెప్పినట్టుగా ఫిర్యాదు రాసిస్తేనే తీసుకుంటామని చెప్పి ఫిర్యాదు తీసుకున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు ఎటువంటి విచారణ చేపట్టలేదని, మృతుని ఫోన్ కాల్ ఆధారంగా విచారం జరపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. తాము ఎంతటి న్యాయ పోరాటానికి సిద్ధమని, జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# చొప్పదండి, ఆర్నకొండ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేయాలి

■ తహసీల్దార్ కార్యాలయం వద్ద బిజెపి ధర్నా

**చొప్పదండి, సెప్టెంబర్ 23 (నవభూమి):** చొప్పదండి, ఆర్నకొండలో నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలంటూ భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. 200 మంది లబ్ధిదారులతో కలిసిబిజెపినాయకులు కార్యకర్తలు చొప్పదండి పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీగా వెళ్లి చొప్పదండి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చొప్పదండి మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ చొప్పదండి పట్టణంలో 169 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి తొమ్మిది కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ల పనులు మధ్యలో నిలిపివేశారని అన్నారు. నాడు తెరాస, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరుపేద లబ్ధిదారులకు తీరని అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నెల రోజులలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు ప్రారంభించి లబ్ధిదారులకు న్యాయం చేయకపోతే గ్రామ గ్రామాన నిరాహార దీక్ష శిబిరాలు నిర్వహిస్తామని ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ నవీన్ కుమార్ కు బిజెపి నాయకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పూర్తి చేయాలని వినతి పత్రం సమర్పించారు. జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మొగిలి సారయ్య, జక్కుల శంకర్,రాజన్నల రాజు,కొలిమికుంట మాజీ ఎంపీటీసీ తోట కోటేష్, భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగొని కిట్టు గౌడ్, గుండేటి శివకృష్ణ, తాడురీ రామకృష్ణ,జిట్ట కుమార్ , గుర్రం సమరసింహారెడ్డి, తాడురి శివకృష్ణ, పెద్ది వీరేశం,అనుకారి సాయికృష్ణ,చల్లఅనూష్,పొన్నల అజయ్ , లబ్ధిదారులు లక్ష్మి శారద విజయలక్ష్మి బోయిన శాంత, కడారి కనకమ్మ, మానుపాటి శాంత, మాచర్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.